www.asthram.com

సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

బుధవారం
3 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 7 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## త్వరలో అందుబాటులోకి రానున్న ఆన్‌లైన్ గేమింగ్ చట్టం

ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్ చట్టం అతి త్వరలో అందుబాటులోకి వస్తుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ కార్యదర్శి ఎస్ కృష్ణన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 21న ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ చట్టం–2025ని పార్లమెంటు ఆమోదించిన సంగతి తెలిసిందే. ఈ చట్టం ఈ–స్పోర్ట్స్, ఇతర ఆన్‌లైన్ గేమ్‌లను ప్రోత్సహిస్తూనే అన్ని రకాల ఆన్‌లైన్ మనీ గేమ్‌లను నిషేధిస్తుంది. ఇప్పటికే దీనికి రాష్ట్రపతి ఆమోదం కూడా లభించింది. ప్రభుత్వం నోటిఫై చేసిన తర్వాత ఈ చట్టం అమల్లోకి వస్తుంది. అనుకున్న సమయం కంటే చాలా త్వరగా ఈ చట్టం అమలులోకి వస్తుంది.



## కేసీఆర్ ఆదేశాలతో
# కవిత సస్పెన్షన్

గత కొంతకాలంగా పార్టీ లైన్ దాటి ఆమె వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే

అయితే కవిత వ్యాఖ్యలతో పార్టీకి నష్టం కలుగుతోందనే ఈ నిర్ణయం

కవిత ప్రవర్తిస్తున్న తీరు తెన్నులు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నష్టం కలిగించే రీతిలోఉన్నందున బీఆర్ఎస్ అధిష్టానం తీవ్రంగా పరిగణించింది

తక్షణమే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయం

## ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల
# రుణం తీర్చుకుంటాం

- రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారు
- ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారు
- "భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు
- ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు.



హైదరాబాద్

రైతులకు ఉచితవిద్యుత్‌పై మాజీ సీఎం వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ - మిగతా3లో



## మనల్ని ఎవరూ ఆపలేరు.. వృద్ధిరేటుపై ప్రధాని మోదీ

- ఆర్థికస్వార్థం వల్ల ఎన్ని సవాళ్లు ఎదురైనా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించింది
- ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోంది

## ఉద్యోగ సంఘాల జేఏసీతో భట్టి, శ్రీధర్‌బాబు చర్చలు..
# ఛలో హైదరాబాద్ వాయిదా



హైదరాబాద్

సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేఏసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చర్చించారు. ఈనెల 8న విధివిధానాలు ఖరారు చేసి, త్వరలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ హామీ ఇచ్చింది. టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి వర్గ ఉప సంఘం తెలిపింది. పెండింగ్ బిల్లుల విడుదల, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు హామీ లభించింది. విజిలెన్స్, ఏసీబీ కేసులతో రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 19 వరకు చేపట్టనున్న జిల్లా బస్సు యాత్ర, 12న ఛలో హైదరాబాద్ వాయిదా వేస్తున్నట్టు ఉద్యోగ సంఘాల ఐకాస తెలిపింది.



## వాళ్ల ఆస్తుల తగాదాలతో
# మాకేం సంబంధం లేదు

ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారం

ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయి

ప్రజలు మా వెంట ఉన్నారు

ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదు.

మహేశ్‌కుమార్ గౌడ్




## రెండు కత్తుల సావాసం!

- భారత్, చైనాలను దగ్గర చేస్తున్న అమెరికా వ్యవహారశైలి
- ఆర్థిక వ్యవస్థల పటిష్ఠతకు దోహదపడే అవకాశం
- జనాభా పరంగా అతి పెద్ద దేశాల కలయిక సానుకూలమే

## ప్రైవేట్ ఫామ్‌హౌస్‌కు
# మారిన ధన్‌ఖడ్

అధికారిక నివాసం ఖాళీ చేసిన ధన్‌ఖడ్

ప్రైవేట్ ఫామ్‌హౌస్‌కు మాజీ ఉపరాష్ట్రపతి



# ఉత్తరాదిన కుండపోత

ఉత్తరాదిన దంచికొడుతున్న వర్షాలు

యమునా నది ఉగ్రరూపం

ఢిల్లీని ముంచెత్తిన యమున



హైదరాబాద్

ఉత్తరాది రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాల కారణంగా ఢిల్లీ, జమ్మూకశ్మీర్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల రహదారులు కొట్టుకుపోగా ఇళ్లు ధ్వంసమయ్యాయి. వర్షాల కారణంగా గత 24 గంటల్లో జరిగిన వివిధ ప్రమాదాల్లో 10 మందికి పైగా మృతి చెందారు. ఢిల్లీలో యమునా నది ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తుండగా యమునా నగర్, మయూర్ విహార్ సహా అనేక ప్రాంతాలు నీట మునిగాయి. మరిన్ని లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉండగా అధికారులు - మిగతా3లో

# రాష్ట్రంలో 27,470 టన్నుల యూరియా సరఫరా



రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన ప్రభుత్వం

సోమవారం రాష్ట్రానికి 9వేల టన్నుల యూరియా సరఫరా

మరో వారం రోజుల్లో రాష్ట్రానికి 27,470 టన్నుల యూరియా

రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ చేయాలని ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్

యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీపి కబురు చెప్పింది. సోమవారం రాష్ట్రానికి 9వేల టన్నుల యూరియా సరఫరా అయినట్లు తెలిపింది. మంగళవారం రాత్రిలోపు మరో 5 వేల టన్నులు యూరియా రాష్ట్రానికి రానున్నట్లు వెల్లడించింది. మరో వారం రోజుల్లో రాష్ట్రానికి 27,470 - మిగతా3లో

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్
రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి నియమించాలి
సంక్షేమ వసతి గృహాలకు సొంతభవనాలు నిర్మించాలి
గత తొమ్మిది నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మెటిక్ చార్జీలను విడుదల చేయాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ



**సామాన్యుడి అస్త్రం జనగామ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని గత తొమ్మిది నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్ హాస్పిటల్ విడుదల చేయాలని రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఫీజుపై తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఇప్పటికీ కనీసం చర్చ కూడా చేయలేదని అన్నారు పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వటం లేదని వారి కి ఉద్యోగాలు ఇతర కోర్సులు ప్రవేశానికి పూర్తి ఫీజులను వసూలు చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు విడుదల చేయాలన్నారు గురుకుల సంక్షేమ వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు వ్యాధులు వచ్చి వసతి గృహాల్లో కేజీబీవీ లలో గురుకుల పాఠశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు తక్షణమే ఈ సమస్య పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తే అసెంబ్లీ ముట్టడికి కూడా వెనకడవమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య జిల్లా కమిటీ సభ్యులు బైరపాక జగన్ కుందేళ్ళ స్నేహ కదారి మానస నాయకులు సోహెల్ శశికాంత్ అరవింద్ ఆర్మన్ మనీషా గీత నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని



**సామాన్యుని అస్త్రం పెద్దపల్లి :** వైయస్సార్ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు, జిల్లా పరిధిలో ఉన్నటువంటి ధర్మారం మండల కేంద్రంలో ఈ రోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయిన మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర16వ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సందర్భంగా ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివి, పేదలకి ఉచిత విద్యుత్,పంట నష్టం జరిగిన రైతులకి భరోసా,పేదలకి ఉచిత వైద్యసేవలు అందించడానికి ఆరోగ్యశ్రీ ప్రారంభించారు,వృద్ధాప్య పింఛన్లు,పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, దళితులు ,వెనకబడిన వర్గాల అభివృద్ధికి అనేక పథకాలను,పేదలకు గృహ నిర్మాణా పథకాలు,ఐటీ రంగం,పరిశ్రమలకు ప్రోత్సాహం,రోడ్లు,విద్యుత్,మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేసారు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో , చెర్మెన్ రూప్ల నాయక్,వైస్ చెర్మెన్ ఆరిగె లింగయ్య,యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి ,కరేటి వేణు, దేవి జెనార్ధన్ ,కొత్త నర్సింహులు,పాలకుర్తి రాజేశం,అంజయ్య, డైరెక్టర్లు, రాజేశం,మహిపాల్, తిరుపతి,ఓరం చిరంజీవి,బొల్లి స్వామి, బుట్టి,సాగర్,దేవి అఖిల్, లచ్చయ్య, మెడవేని తిరుపతి, లావణ్య,రాజేందర్ రెడ్డి, రాజలింగయ్య,శ్రీనివాస్,నగరాజు, విరుపల్,ఉత్తమ్ రాజయ్య,సాగంటి కొండయ్య,చెనెల్లి సాయి, మండల నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వై యస్ రాజశేఖర్ రెడ్డీ వర్ధంతి వేడుకలు



**సామాన్యుని అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టనంలోని మాజీ ముఖ్యమంత్రి వర్యులు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ప్రచార కార్యదర్శి నాయిని యాదగిరి మరియు గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహా నేత,108 అంబులెన్స్ లను ప్రవేశపెట్టి అత్యవసర చికిత్స అందించిన మహా నేత, ఏక కాలంలో రుణమాఫీ చేసిన నాయకుడు, ఆరోగ్య శ్రీ ద్వారా పేద ప్రజలకు ఖరీదైన వైద్యాన్ని అందించిన నాయకులు శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు, వారు చేసిన సేవలు ప్రజల్లో ఎప్పుడూ చిరస్మరణీయమని అన్నారు, రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను స్పూర్తిగా తీసుకుని ఈరోజు మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అనుసరిస్తూ ప్రజా పాలనను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మన్నే కృపానందం, సిద్ధిపేట జిల్లా సీనియర్ నాయకులు ఉప్పల ప్రవీణ్ గుప్తా,మాజీ ఎంపీటీసీ తాళ్ల ఆంజనేయులు గౌడ్, ఆత్మా కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా,, మామిడి కృష్ణ, శాతం స్వామి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బాలయ్యగారి రాజు గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు షేర్ల భాస్కర్ నేత, కొండా రవి ముదిరాజ్, బంటి తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** మోడల్ స్కూల్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ మరియు తదితర అంశాల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ , గజ్వేల్ షీటీమ్ బృందం విద్యార్థులకు కృషి, పట్టుదల, ముందుచూపి చాలా ముఖ్యం అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవిటీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వీనిషా, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది మహేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ మహేష్, మహిళ కానిస్టేబుల్ శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పట్టణ కేంద్రంలో వాసవి కాలనీ లోని వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణ కేంద్రంలో వాసవి కాలనీ లోని వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు గత 12 సంవత్సరాల నుండి వాసవి కాలనీలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలు వాసవి కాలనీ లోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో శ్రీ గట్టు వెంకటేశ్వర్లు. తడక మల్ల ఈశ్వర్. గడ్డం సంతోష్. బైరగోని శ్రీనివాస్. రామన్న. రాసాల బాలరాజ్. బుస లింగం. కే చంద్రమోహన్. భాస్కర్. శ్రీధర్. అజయ్ కుమార్. వంగాల రాజేందర్. ఆంజనేయులు. టి రాంబాబు. రాజా నరసింహా రెడ్డి గట్టు అరుణ. తడకమళ్ళ శారద. పద్మ.సౌమ్య నిర్మల అంజన. సత్యలక్ష్మి అనుష. మాధురి. నాగరాణి.భారతి. ఉమా. హేమ. రజిత. మీనా. విజయ. శాంత కుమారి. మరియు వాసవి కాలనీలోని భక్తులు అత్యధికంగా పాల్గొన్నారు

## యూరియా కోసం రైతుల అవస్థలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉదయాన్నే రైతులు మరియు మహిళలు ఫర్టిలైజర్ దుకాణాల ముందు క్యూ లైన్ కడుతున్నారు. ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు సరైన సమయంలో యూరియా దొరకడం లేదని రైతులు మండిపడుతున్నారు. షాపుల ముందు భారీగా అన్నదాతలు క్యూ లైన్లు నిలబడడంతో రద్దీ ఏర్పడుతుంది. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా షాపుల దగ్గర పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు కావలసిన యూరియా ను అందించాలని డిమాండ్ చేస్తున్నారు

## వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు



**సామాన్యుడి అస్త్రం కూకట్పల్లి :** కూకట్పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి గణంగా నివాళులర్పించిన 121 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్ యాదవ్ గారు కార్యక్రమంలో పాల్గొన్న 122వ డివిజన్ వివేకానంద నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేశవులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన ప్రజా సంక్షేమ పథకాలే నేటికీ ప్రేరణగానిలుస్తున్నాయి. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, కాంగ్రెస్ పార్టీ బలపరచడమే ఆయనకు నిజమైన నివాళి" అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి యోగాలో మెరిసిన ప్రగతి స్కూల్ విద్యార్థి

సాధియ విజయం విద్యార్థులకే గర్వకారణం
ప్రగతి స్కూల్ విద్యా సంస్థల చైర్మన్ అంబాదాస్




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** సిద్దిపేటలో నిర్వహించిన 6వ జిల్లా స్థాయి యోగా పోటీలో గజ్వేల్ కు చెందిన ప్రగతి స్కూల్ విద్యార్థి సాధియ 2రంగాల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చారు. 1.ఆర్థిస్టిక్ సోలో 2.ట్విస్ట్ బాడీ సాధించి జిల్లాలోనే 3వ స్థానంలో నిలిచింది. మంగళవారం నాడు ప్రగతి స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ రహేమత్ సార్ మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థి ఇలాంటి ప్రతిభను జిల్లా స్థాయిలో సాధించడం గర్వకారణం అన్నారు. మును ముందు ఇలాంటి అవార్డులు మరెన్నో తెచ్చుకోవాలన్నారు. ఈ విద్యార్థిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చదువుతో పాటు విద్యార్థులు తమకు నచ్చిన వివిధ రంగాల్లో ప్రతి ఒక్కరు ప్రతిభ కనబర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ రహేమత్ సార్, కోచ్ ప్రసన్న, నర్సింలు సార్, లక్ష్మణ్ సార్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 2008 డీఎస్సీ ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** కరీంనగర్ జిల్లాలో నియామకం పొందిన 2008 డీఎస్సీ ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే చెల్లించాలి... తపస్ సభ్యత్వ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు ,తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు జమ్మికుంట మండలంలో జమ్మికుంట, మాచినపల్లి, ఆబాది జమ్మికుంట, కోరపల్లి, మోత్కులగూడెం, రంగమ్మపల్లి, పెద్దంపల్లి, విలాసాగర్, కొత్తపల్లి తదితర గ్రామాల్లోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ సభ్యత్వ నమోదు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం తర్వాత గత ఫిబ్రవరిలో కరీంనగర్ జిల్లాలో నియామకం పొందిన 2008 డీఎస్సీ ఉపాధ్యాయుల వేతనాలు ఇప్పటివరకు చెల్లించలేదని వారి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, గత కొన్ని ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని, ఈ మధ్యలో ప్రభుత్వం చేపట్టిన ప్రమోషన్లలో జాయిన్ కాకుండా ఖాళీగా మిగిలిపోయిన మిగతా నాన్ జాయినింగ్ పోస్టులను సీనియారిటీ లిస్టులలో తర్వాత ఉన్న అభ్యర్థులచే భర్తీ చేయాలని, టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులు వారికి రావాల్సిన ప్రయోజనాలు రాకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతూ తీవ్రమైన మానసిక క్షోభకు గురి అవుతున్నారని వెంటనే గ్రీన్ ఛానల్ ద్వారా పదవి విరమణ పొందిన పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు తో పాటు జిల్లా సహా అధ్యక్షులు కట్కూరి శ్రీధర్ రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ వింగ్ కన్వీనర్ జిట్టవేణి శ్రీను, జమ్మికుంట మండల శాఖ అధ్యక్షుడు బైరి సురేష్, కామిరెడ్డి రాజిరెడ్డి, కేతిరి శ్రీనివాస్ రెడ్డి, పింగిలి విజయ, అలబాక పణి కుమార్, బండ సారంగం, స్నేహలత, పద్మ, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి

**ఎంపీడీవో కి వినతి పత్రం, కార్యాలయం ముందు ధర్నా**

**వైద్య సమస్యలను పరిష్కరించాలి**

**ప్రభుత్వ వైద్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి**

**ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలి**

**ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)**



**సామాన్యుడి అస్త్రం,గుండాల :** ,ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) గుండాల కమిటీ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)ముందు ధర్నా చేపట్టడం జరిగింది. ముఖ్య అతితిగా ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శక రవి పాల్గొని మాట్లాడారులి. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందన్నారు. వెంటనే సీజనల్ వ్యాధులను అరికట్టే చర్యలను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గ్రామాలలో పాలకవర్గాలు లేకపోవడం మూలంగా పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వెంటనే గ్రామాలలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది ఆదివాసీలు, గిరిజనులు, అమాయక పేద ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. విపరీతంగా దోమలు వ్యాప్తి చెంది రకరకాల జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. వెంటనే దోమతెరలను పంపిణీ చేయాలన్నారు. గ్రామాలలో పల్లె దవాఖానాలు మొదలుకొని మండలాలలో పీ హెచ్ సీ సెంటర్లు అనేక సమస్యలతో నడుస్తున్నాయన్నారు. మండల కేంద్రాలలో 24 గంటల వైద్య సదుపాయం 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం మూలంగా ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో విపరీతమైన బిల్లులు వేసి ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు. వైద్య రంగ సమస్యలు పరిష్కరించే వరకు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ దశల వారీ ఆందోళనా కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) మండల అధ్యక్షులు తాటి రమేష్, గుండాల మాజీ ఉపసర్పంచ్ మానాల ప్రభాకర్, పూనేం అనిల్,అరెం రామారావు, కల్తీ ప్రభాకర్, ఈసం సుధాకర్, మోకాళ్ళ పోతయ్య, చింత కోటేష్,తదితరులు పాల్గొన్నారులి.

# తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు

**దోషులకు మద్దతుగా శ్రేణులు ధర్నా చేయడం సిగ్గుచేటు మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి**

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** తెలంగాణ సంపదనంతా ఆంధ్రావాళ్లు దోచుకెళ్తున్నారని ఉద్యమాలు చేసి కొట్లాడి తెచ్చుకున్న మిగులు బడ్జెట్ తెలంగాణ రాష్ట్రాన్ని నిలువు దోపిడీకి కంకణం కట్టుకొని కమిషన్ల కక్కుర్తి కోసం కాళేశ్వరం ప్రాజెక్టును అర్థం లేని ప్రదేశంలో , నాణ్యతను తుంగలో తొక్కి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వలన తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు కోలుకోలేని దెబ్బ తగిలిందనే నగ్నసత్యం కళ్ళ ముందు కనబడుతున్న, కాళేశ్వరం పేరుతో సర్వం దోచుకున్న కెసిఆర్ కుటుంబ సభ్యులకు మద్దతుగా ధర్నాలు చేయటం సిగ్గుపడవలసిన విషయం.... తెలంగాణ నుండి వచ్చే సంపద ఆంధ్రకు తరలించకపోయి అక్కడి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారని ఉద్యమ నాటకాలు ఆడిన టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు, తన కుటుంబ సభ్యులంతా కలిసి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రజల రక్తాన్ని దోచి విదేశాలలో ఆస్తులు కూడబెట్టడాన్ని ఈ నాయకులు సమర్థిస్తున్నారా, కెసిఆర్ కడుపున పుట్టిన తన సొంత కూతురు కల్వకుంట్ల కవిత కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో నిలువు దోపిడీ చేశారని చాటి చెబుతున్న విషయం నాయకులకు వినబడటం లేదా! కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన ఇంజనీర్లే వందల వేల కోట్లు తిన్నట్టు ఏసీబీ దాడుల్లో బయటపడిన విషయం టిఆర్ఎస్ నాయకులకు తెలియదా.. మరి ఇంజనీర్లే ప్రాజెక్టు సొమ్మును అంత తింటే మరి కెసిఆర్ కుటుంబం తిన్న సొమ్ము ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అసలు ఈ భారీ కుంభకోణాన్ని కల్వకుంట్ల కవిత సహించలేక పార్టీని బొంద పెట్టాలని తెలంగాణ సమాజానికి సూచిస్తుంటే ఇంకా ఈ నాయకులు పార్టీలో కొనసాగడంలో, కాళేశ్వరం కేసు సిబిఐ కి అప్పగించడం పై ధర్నాలు చేయడంలో అర్థం లేదు నాయకులు నిజమైన తెలంగాణ వాదులు అయితే కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం మింగిన సొమ్మంతా కక్కించడం కోసం ధర్నాలు చేయాలని సూచిస్తున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి గురించి మీ అధినేత కూతురు కన్నా ఎక్కువ మీకే తెలుసనుకోవడం మూర?త్వం టిఆర్ఎస్ నాయకుల్లారా మొదట మీరు తెలంగాణ ప్రజలమనే విషయం గుర్తుంచుకోండి




తెలంగాణను నిలువు దోపిడీ చేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని బొంద పెట్టండి. ఇప్పటిదాకా తెలిసో తెలియకో ప్రపంచంలోనే అతిపెద్ద అవినీతి రాజకీయ పార్టీలో కొనసాగినందుకు కొంతైనా పాప విమోచనాన్ని పొందుతారని . కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి పత్రిక ప్రకటనలో తెలిపారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కెసిఆర్, హరీష్ రావు అక్రమాలు బట్టబయలు

**సొంత కుటుంబ సభ్యులే బయట పెట్టడం హర్షనీయం**

**కోర్టులను అడ్డం పెట్టుకొని బయట పడాలని చూడడం సిగ్గుచేటు**

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలు బయటపడడంతో కెసిఆర్, హరీష్ రావు అడ్డదారులు తొక్కే ప్రయత్నం చేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. మంగళవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. కోర్టులను అడ్డం పెట్టుకొని తాత్కాలికంగా ఉపశమనం పొందుతారు తప్ప, భవిష్యత్తులో జైలుకు వెళ్లక తప్పదని విమర్శించారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందనే వాస్తవం బట్టబయలు కాగా, అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానంతో సిబిఐకి అప్పగించి సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలు జరిగాయని, సిబిఐకి అప్పగించాలని బిజెపి నేతలు డిమాండ్ చేసినట్లు గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సిబిఐ దర్యాప్తుకు కేంద్రంలోని ప్రధాని మోడీ సర్కార్ అడ్డు పడకుండా పారదర్శకంగా దర్యాప్తు చేపట్టి వారిని తగిన శిక్ష పడేలా చూడాలని తెలిపారు. పిసి ఘోష్ కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తుండగా, తప్పుదారి పట్టించేందుకే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ధర్నాలు చేపట్టినట్లు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి అప్పనంగా కొట్టేసిన వేల కోట్లు తిరిగి



కెసిఆర్ కుటుంబం నుండి కక్కించాలని వివరించారు. పట్టణ అధ్యక్షులు రాజు, మరియు పట్టణ సెక్రెటరీ రాములు గౌడ్ మండల కాంగ్రెస్ బాధ్యులు సుఖేందర్ రెడ్డి ఎఎంసి డైరెక్టర్ కర్ణాకర్ రెడ్డి, వాహీద్, నర్సగౌడ్, యాదగిరి కొండపోచమ్మ దేవాలయం డైరెక్టర్ గుండు లక్ష్మణ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి మాజీద్ కమిటీ అధ్యక్షులు మాతీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, జిల్లా ప్రధాన కార్యదర్శి డప్పు గణేష్ ముఖ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్ నక్క రేగొండ గౌడ్, శివారెడ్డి , రమేష్ గౌడ్ ,జహీర్, అమరెందర్, ఉడెం సారిగా శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, ఆంజనేయులు, మల్లారెడ్డి, ప్రేమ్ కుమార్ కొండల్ రెడ్డి, కప్పు భాస్కర్, ఎండి షరీఫ్, పెరిక నాగరాజు, వెంకట్ గౌడ్, వేణుగోపాల్, హుస్సేన్, సుఖం సురేష్, అరుణ్ కుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్టన్ కాలనీలో కుక్కుమా అర్చన పూజ కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ప్రెస్టన్ కాలనీలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రెస్టన్ కాలనీ శ్రీ సిద్ధివినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి కుక్కుమా అర్చన పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కుంకుమార్చన లో పాల్గొన్న మహిళలకు నిండు ముత్తైదుగా ఉండాలని అమ్మవారి కుంకుమ మరియు గణనాథుడి తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరిగింది.

## విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం- భవిష్యత్తుకు బలమైన పునాది



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (జాతీయ సేవా పథకం ) ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బి. రమేష్ అధ్యక్షతన మంగళవారం వ్యక్తిత్వ వికాసం పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, గ్రాఫాలజిస్ట్ బోల్లంపల్లి. సత్యప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై 'వ్యక్తిత్వ వికాసం అంటే కేవలం మాట్లాడటం కాదు, మన ఆలోచనలు, ప్రవర్తన మరియు లక్ష్యాలపై స్పష్టత కల్గి ఉండటమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వాన్ని మెరుగు పరచడంలో కీలక పాత్ర, పోషిస్తాయని, అదే విధంగా ఉద్యోగ సాధనలో కూడా కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదేలుకుమార్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం, ప్రోగ్రాం ఆఫీసర్లు లోఖండే. రవిందర్, డాక్టర్ ఎంబాడి రవి, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, డాక్టర్ మాధవి, ఉమాకిరణ్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, మమతా, డాక్టర్ సుష్మ, డాక్టర్ రవిప్రకాష్, సాయి. రమేష్, విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గోన్నారు.

## 12 న చలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని:** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చినటువంటి హామీని అమలు చేయడం కొరకు ఈ నెల 12వ తారీకున ప్రజాభవన్ కార్యక్రమాన్ని కలిసొచ్చే సంఘాల తోటి ఏర్పాటు చేసిన జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించడంజరిగింది దానిలో భాగంగా కొత్తగూడెం ఏరియా జీకే ఓసీ నందు కన్విన్స్ డ్రైవర్ల ఫిట్ సెక్రెటరీ శివకృష్ణ ఆధ్వర్యంలో గెట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్య అతిథులుగా జేఏసీ నాయకులు గూడలి యాకయ్య భాష బోయిన రవికుమార్ తాంద్ర విజయ్ తోకల రామచందర్ చిట్టి పాల్గొని కార్మికులని భాష బోయిన రవికుమార్ మాట్లాడుతూఈనెల 12వ తారీకున జరిగే ప్రజాభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది యాకయ్య మాట్లాడుతూ పాదయాత్రలో కాంగ్రెస్ గవర్నమెంట్ రాకముందు సింగరేణి ఏరియాలో ఉన్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులందరికి మా గవర్నమెంటు వచ్చిన వెంటనే మీకు సమాన పనికి సమాన వేతనం కానీ 22 జీవోని అమలు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది కానీ గెలిచి 18 నెలలు గడిచిన గాని ఇప్పటివరకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఊసే ఎత్తకుండా ఉన్నారు కాబట్టి ఈ నెల 12వ తారీఖున మీరు ఇచ్చినటువంటి ఆ మాటని అమలు చేయాలని మీ మాట నిలబెట్టుకోవాలని కార్మికుల సమక్షంలోనే మీరు ఏర్పాటు చేసిన ప్రజాభవాన్ని అధిక సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు తీసుకువచ్చి సమస్యలని మీ దృష్టికి తీసుకురావడం జరుగుతుందని కార్మికులను ఉద్దేశించి మాట్లాడ్డం జరిగింది

## గణేష్ మండపాలను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తో కలిసి సందర్శించా రు. ఈ సందర్భంగా డీసీపీ వినాయక విగ్రహాలను దర్శించుకుని అనంతరం మండప నిర్వాహకులతో మాట్లాడుతూ.... నిమజ్జనం కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించా రు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికరులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డిసీపీ నీ సన్మానించారు.

# దివంగత వైయస్సార్ స్ఫూర్తితో...రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న రేవంత్ రెడ్డి

**ఎన్ని అడ్డంకులు సృష్టించినా స్థానికంలో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ వర్తింపు**

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** దివంగత వైయస్సార్ స్ఫూర్తితో పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజ్ఞాపూర్ లో దివంగత వైయస్సార్ విగ్రహానికి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ మండల కాంగ్రెస్ బాధ్యులు సుఖేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్ తదితరులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏకకాలంలో రూ రెండు లక్షల పంట రుణమాఫీ చేసి సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం తీసుకోగా, అలాగే రైతులను ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు సాగుకు సరిపడా ఎరువులు అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గతంలో నిలిచిపోయిన ఆరోగ్యశ్రీని తిరిగి ప్రారంభించి రూ పది లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుండగా, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ 500 కే గ్యాస్ సిలిండర్ తదితర వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను దివాలా తీయించినప్పటికీ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నట్లు తెలిపారు. కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని అందినంత దోచుకోగా, రాష్ట్ర నిధులు గత ప్రభుత్వ అప్పులు, వడ్డీలకే సరిపోతున్నట్లు ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ కర్ణాకర్ రెడ్డి, వాహీద్, నర్సగౌడ్, యాదగిరి కొండపోచమ్మ దేవాలయం డైరెక్టర్ గుండు లక్ష్మణ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి మాజీద్ కమిటీ అధ్యక్షులు మాతీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, జిల్లా ప్రధాన కార్యదర్శి



డప్పు గణేష్ ముఖ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్ నక్క రేగొండ గౌడ్, శివారెడ్డి , రమేష్ గౌడ్ ,జహీర్, అమరెంధర్, ఉడెం సారిగా శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, ఆంజనేయులు, మల్లారెడ్డి, ప్రేమ్ కుమార్ కొండల్ రెడ్డి, కప్ప భాస్కర్, ఎండి షరీఫ్, పెరిక నాగరాజు, వెంకట్ గౌడ్, వేణుగోపాల్, హుస్సేన్, సుఖం సురేష్, అరుణ్ కుమార్, శ్రావణ్, మరియు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించాలి

**కొండాపురం భూ నిర్వాసితులకు ఎకరా కు 50 లక్షలు ఇవ్వాలి**

**రాజుపేట ను నిర్వాసిత గ్రామంగా ప్రకటించాలి**

**పర్యావరణ పరిరక్షణ సింగరేణి దే బాధ్యత**

**మాజీ ఎంపీ మీడియం బాబురావు**




**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు ఓసి విస్తరణలో భూములు కోల్పోయిన తిర్లాపురం, రామానుజవరం పంచాయతీలలో ఎంజాయ్మెంట్ సర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలని 2013 భూ సేకరణ చట్ట ప్రకారం అర్హులైన భూ నిర్వాసితులందరికీ మెరుగైన ప్యాకేజీ అందించాలని భద్రాచలం మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక శ్రామిక భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతూ గత కొండాపురం నుండి ఇప్పటి మణుగూరు ఓసి విస్తరణ వరకు అనేక అవకతవకలు జరిగాయని అన్నారు. రెవెన్యూ సిబ్బంది చేతివాటం కారణంగా అర్హులైన నిర్వాసితులకు ఇంకా ప్యాకేజీ రానివారుఎందరో ఉన్నారని అన్నారు. పాత కొండాపురం నుండి కొత్త కొండాపురం వరకు మూడుసార్లు భూములు కోల్పోయిన గిరిజన భూనిర్వాసితులకు ఎకరాకు 50 లక్షలు ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. 1991లో ఓసి 2 విస్తరణలో భాగంగా పాత కొండాపురం గ్రామాన్ని కాలి చేయించారని అప్పుడు ఎలాంటి చట్టాలు ఉపయోగించకుండానే గ్రామాన్ని బలవంతంగా తొలగించారని తెలిపారు. మణుగూరు ఓసి కారణంగా రాజుపేట గ్రామం నిత్యం సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని అన్నారు. రాజుపేట విషయంలో సింగరేణి యాజమాన్యం మొండిగా ప్రవర్తిస్తుందని అన్నారు. సింగరేణి యాజమాన్యానికి సరైన పద్ధతి కాదు అన్నారు. అలా అయితే 18 సంవత్సరాల వరకు ఆ గ్రామానికి ఎలాంటి ముప్పు తలపెట్టబోమని ఎలా చెబుతున్నారని అన్నారు. నిత్యం బొగ్గు రవాణా కారణంగా ప్రజలు 18 సంవత్సరాలు అనారోగ్యంతో బాధపడాల్సిందేనా అని ప్రశ్నించారు. వెంటనే రాజుపేట ను నిర్వాసిత గ్రామంగా ప్రకటించి ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం మణుగూరు ఏరియాలో పర్యావరణ పరిరక్షణ పై పూర్తి బాధ్యత వహించాలన్నారు ఓబి గుట్టలపై జంతువులకు ఉపయోగపడే పండ్ల మొక్కలు, నీడనిచ్చే చెట్లను నాటాలని డిమాండ్ చేశారు. పర్యావరణాన్ని దెబ్బతీసే చెట్లను పెంచడం సరైనది కాదన్నారు దాని కారణంగా భవిష్యత్ తరాలకు తీవ్ర ముప్పు పొంచి ఉందన్నారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్ సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యుడు నిమ్మల వెంకన్న, గద్దల శ్రీనివాసరావు, మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, పినపాక దుబ్బ గోవర్ధన్, కరకగూడెం కొమరం కాంతారావు, అశ్వాపురం కార్యదర్శి పాయం నరసింహారావు, సీనియర్ నాయకుడు నెల్లూరి నాగేశ్వరరావు, కొడిశాల రాములు, బండారు సారిక, నాగేశ్వరరావు, కొండ్రు గౌరీ, మడివి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి నుంచి క్వాంటమ్ సేవలు

**అమరావతి**

ఏపీలో తొలి క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30 అద్దె చొప్పున ఐబీఎంకు కేటాయిస్తూ ప్రభుత్వ ఐటీ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం.. ప్రభుత్వ సంస్థగా దీనిని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు కోసం సీఆర్డీఏ ఇప్పటికే 50 ఎకరాల స్థలం కూడా కేటాయించింది. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఒఖీఅఅ) ఏర్పాటు కానుంది. తాజాగా ఏక్యూసీసీలో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30లు అద్దె చెల్లించేలా ఏపీ ప్రభుత్వం రాయితీపై ఐబీఎం సంస్థకు భూములు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనికి బదులుగా ఐబీఎం సంస్థ 4 ఏళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది.ఈ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వ సంస్థలు, విద్యాపరమైన అంశాలకు కేటాయిస్తారు. ఈ మేరకు ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతి క్వాంటం వ్యాలీ లో 2000 చదరపు అడుగుల్లో.. 133 క్యూబిట్, 5కె గేట్స్ క్వాంటం కంప్యూటర్‌ను ఐబీఎం సంస్థ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. మరోవైపు అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో వివిధ శాఖల అధికారులను బోర్డు డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. అమరావతిని టెక్నాలజీ హబ్‌గా మార్చా?లనే ఉద్దేశంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు.రూ.4,000 కోట్లతో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. 2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. దీని ద్వారా 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ప్రభుత్వానికి సహకారం అందించనున్నాయి. ఎల్అండ్‌టీ సంస్థ మౌలిక సదుపాయాలు కల్పిస్తే.. హైబ్రిడ్ కంప్యూటింగ్ సొల్యూషన్లు, క్వాంటం కంప్యూటింగ్ సేవలను టీసీఎస్ అందిస్తుంది. ఐబీఎం సంస్థ దేశంలోనే అత్యంత వేగవంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుచేస్తుంది.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను పట్టుకొని అప్పగించిన పోలీసులు



**సామాన్యుడి అస్త్రం కోనరావుపేట :** కోనరావుపేట మండలం గోవిందరావుపేట తండాకు చెందిన భూక్య శ్రీకాంత్ మొబైల్ ఫోన్ రెండు నెలల క్రితం పోగొట్టింది. ఈ నేపథ్యంలో భూక్య రాజు కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు మేరకు సి ఐ ఆర్ పోర్టల్ ద్వారా వెతికిన పోలీసులు, మొబైల్ ఫోన్‌ను పట్టుకొని మంగళవారం ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి ఫిర్యాదుదారునికి తిరిగి అప్పగించారు.
ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మండలం పరిధిలో ఎవరికైనా మొబైల్ ఫోన్ పోయిన సందర్భంలో వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసులు తగిన చర్యలు తీసుకుని ఫోన్‌ను తిరిగి యజమానికి అందజేస్తారని తెలిపారు.

## అంగన్ వాడీ కేంద్రాలకు కరెంటు లేదు

**చీకటి గదుల్లోలోనే చిన్నారులు**




**సామాన్యుడి అస్త్రం కోనరావుపేట:** కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో అంగన్ వాడీ కేంద్రంలో విద్యుత్ సౌకర్యం లేకుండానే కొనసాగుతున్నాయి. గ్రామంలో ఉన్న రెండు అంగన్ వాడీ కేంద్రాలలో ఈ సమస్య ఉంది. ఇది మౌలిక సదుపాయాల కొరతను సూచిస్తుంది. విద్యుత్ లేకపోవడం వల్ల ఫ్యాన్లు లేక, ఉక్కపోతతో దోమల మధ్య పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. లైట్లు లేకపోవడంతో పిల్లలు చీకటి గదిలో కూర్చునే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైన కోనరావుపేట మండల సంబంధిత అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించలని పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## నేటి మొక్కలే రేపటి వృక్షాలు

**గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇన్స్పెక్టర్ రవికుమార్, సిబ్బందితో కలసి వనమహోత్సవ లో భాగంగా మొక్కలు నాటారు**

**నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి**

**సమతుల్యమైన ఆహ్లాదకరమైన వాతావరణం గురించి మొక్కలు చాలా ముఖ్యం**

**భావితరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలి**

**ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగింది, పరిశుభ్రత, పచ్చదనము, ఆహ్లాదకరమైన వాతావరణము గురించి మొక్కలు చాలా ముఖ్యం నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈనాటి మొక్కలే రేపటి వృక్షాలని భావితరాలకు ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ జగన్మోహన్ రెడ్డి, గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ పై స్పందించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం జనగామ:** ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది పార్టీ ఎమ్మెల్సీగా ఉన్న కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీ ఉచ్చు లో పడి బిఆర్ఎస్ పార్టీకి, పార్టీ సీనియర్ నాయకుల పైన అనవసరమైన బాధ్యతా రహితంగా మాటలు మాట్లాడడం వల్ల పార్టీ యావత్తు నాయకులు ప్రజలు ఆందోళన చెందారని అన్నారు, 60 లక్షల మంది సభ్యులు కలిగిన పార్టీ లో కవిత కి ఎంత హక్కు ఉందో ప్రతి కార్యకర్తకి అంతే హక్కు ఉందని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండాలని కల్వకుంట్ల కవితని సస్పెండ్ చేస్తూ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని పల్లా తెలిపారు, పార్టీ ముందు కూతురు అయిన దగ్గరి బంధువైన ఎవరైనా అందరూ సమానులేనని భారతదేశంలో అనేక ప్రాంతీయ పార్టీలలో కుటుంబాలలో చిచ్చు పెట్టడం అనేది కాంగ్రెస్ పార్టీ కి వెన్నతో పెట్టిన విద్యా అని దురదృష్టవశాత్తు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీ దుశ్చర్యలకు లోనయ్యారని తెలిపారు

## గుండ్లగడ్డ కిష్టబావి గణపతి ఆలయం వద్ద మహా అన్నప్రసాదం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద జరుగుతున్న మహా అన్నప్రసాదం కార్యక్రమం. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో. మంగళవారం రోజు అన్న ప్రసాదం చేయడం జరిగింది. అన్నదాతలు, ఎల్లమల్ల సుధాకర్ వారి దంపతులు, కొండ వీరేశం వారి దంపతులు,అలబోయిన సంతోష్ వారి దంపతులు, ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది. గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ. కార్యకర్తలు గుదినేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, గట్టు దామోదర్,గట్టు రమేష్, శివ కుమార్. లింగమూర్తి , మంచి కట్ల రాజేష్, శంకర్ ప్రసాద్.బాబురావు, సత్తయ్య, గోగీకర్ శివాజీ , సిరిమల్లె అనిల్, బొల్లం నరేష్ కట్కూరి రామకృష్ణ, మిట్టు తదితరులు పాల్గొన్నారు,

## లంబాడి సంఘ నాయకులు ముందస్తు అరెస్టు..!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్ అధ్యక్షులు రాంబాబు నాయక్**



**సామాన్యుడి అస్త్రం వైరా :** సెప్టెంబర్ 2న జరగబోయే సీఎం సభ అడ్డుకోవాలని పిలుపునిచ్చిన లంబాడి సంఘం నాయకులను అరెస్టులతో భయపెట్టి గిరిజన లంబాడీలను అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని ఖండిస్తూ రేపు చంద్రుగొండ మండలం లో జరిగే రేవంత్ రెడ్డి సభలో పాల్గొనే తెల్లం వెంకట్రావు ను లంబాడి సామజిక వర్గ ప్రజలు అడ్డుకుంటారేమోనని ముందస్తు అరెస్టు చేసిన జూలూరుపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది.

# కవితపై చర్యలు తప్పవా



**హైదరాబాద్ :** కల్వకుంట్ల కవిత మరోసారి బీఆర్ఎస్ పై బాణం ఎక్కుపెట్టారు. అయితే ఈసారి నేరుగా పేర్లు బయటపెడుతూ విమర్శలు చేయడంతో పార్టీ రాజకీయంగా ఇబ్బందుల్లో పడినట్లయింది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈసారి నేరుగా హరీశ్ రావును లక్ష్యంగా చేసుకుని ఆమె మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇద్దరు, ముగ్గురు నేతలు కలసి కేసీఆర్ పై కుట్రలకు పాల్పడ్డారని కల్వకుంట్ల కవిత అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీశ్ రావు, సంతోష్ రావుది కీలక పాత్ర అని ఆమె చెప్పారు. వీరిద్దరి వెనక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, వారిని కాపాడుతున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు. తాను ఇప్పుడు మాట్లాడితే తన వెనక ఎవరో ఉన్నారంటారని, కానీ ఆ అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువుగా మారారని కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. తనపై సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నదీ వారేనని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుడిని చేస్తూ కేసీఆర్ పై సీబీఐ విచారణ చేసిందని, తన కడుపు మండిపోతుందని ఆమె ఆవేదన చెందారు. తన తండ్రికి డబ్బు, తిండిపై ఏనాడూ ఆశ లేదని, కేసీఆర్ పరువు పోతే ఆ బాధ తమకు ఉంటుందని చెప్పుకొచ్చారు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో హరీశ్ రావుది కీలక పాత్ర అని అన్నారు. అందుకే నాడు హరీశ్ రావు ను నాడు నీటిపారుదల శాఖ మంత్రిగా తొలగించారని చెప్పారు. తనను అడ్డుకుంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. హరీశ్ రావు, సంతోష్ రావు వల్లే తమ పార్టీ అధినేత కేసీఆర్ కు ఈ పరిస్థితి దాపురించిందని ఆమె ఆవేదన చెందారు. కేసీఆర్ ను అడ్డంపెట్టుకుని వీళ్లిద్దరూ భారీగా ఆస్తులు కూడబెట్టారన్న కవిత, వారిద్దరికీ డబ్బులు మాత్రమే కావాలని ఆవేదన చెందారు. అయితే దీనిపై బీఆర్ఎస్ పార్టీ వెంటనే ఎక్స్ లో స్పందించింది. హరీశ్రావును ఆరడుగుల బుల్లెట్ అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పేర్కొంది. కవిత కామెంట్స్ తర్వాత ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు బీఆర్ఎస్ నేతలు బయలుదేరి వెళ్లారు. కేటీఆర్ తో పాటు మధుసూదనాచారి, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదశ్వర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి కేసీఆర్ తో సమావేశమై కవిత వ్యాఖ్యలపై చర్చిస్తున్నారు. కవితపై ఇక చర్యలకు దిగే అవకాశముందని తెలిసింది.

**బావతోనే యుద్ధం**

కవిత చేస్తున్న వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. తాజాగా తన బావ, మాజీ మంత్రి, సొంతపార్టీలో అత్యంత కీలకనేత హరీష్ రావు పైనే తీవ్ర ఆరోపణలు చేసి పొలిటికల్ హీట్ పీక్స్ కు తీసుకెళ్లారు. అంతేకాదు ఎంపీ సంతోష్ పై కూడా తీవ్ర స్దాయిలో విరుచుకుపడ్డారు కవిత. కాళేశ్వరం నిర్మాణంలో హరీష్ రావు అవినీతికి పా?ల్పడలేదా.. అంటూ విమర్శలు మొదలు పెట్టిన కవిత సంతోష్ ,హరీష్ రావు ఇద్దరూ కలసి తన తండ్రి కేసీఆర్ పై అవినీతి మరకలు అంటించే ప్రయత్నం చేస్తున్నారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు మరో అడుగు ముందుకేసి వీరిద్దరి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ రెచ్చిపోయారు. బీఆర్ ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ సంతోష్ పార్టీలో కీలక నేతలు, కేసీఆర్ కు అత్యంత సన్నిహితులు. హరీష్ రావు అయితే ఇంక చెప్పక్కర్లేదు. పార్టీలో కేసీఆర్ తరువాత కీలక నిర్ణయాలు తీసుకునేది కేటీఆర్, హరీష్ లే. మరి అంతలా పార్టీకి విధేయతగా ఉండే హరీష్ రావుపై కవిత చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే కాదు, తెలంగాణ రాజకీయాల్లో పొలిటికల్ తుఫాన్ కు కారణమైయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై తాజాగా సిబిఐ ఎంక్వరీకి సిఫార్సు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. దీనిపై మీడి?యా సమావేశం ఏర్పాటు చేసిన కవిత, బిఆర్ ఎస్ కు మద్దతుగా మాట్లడుతారని అంతా అనుకున్నారు. టార్గెట్ కాంగ్రెస్ గా ఆమె ప్రసంగం ఉంటుం దని ఊహించారు. కానీ అందరి లెక్కలు తలకిందులైయ్యేలా సొంత పార్టీ బీఆర్ ఎస్ పై , నేరుగా బావ హరీష్ రావులనే విమర్శలతో ఢీ కొట్టింది కవిత.గతంలో బీఆర్ ఎస్ లో నెలకొన్న అసంతృప్తిపై కేసీఆర్ కు కవిత రాసిన లేఖతో మొదలై చిచ్చు, తాజాగా హరీష్ రావు,సంతోష్ పై చేసిన విమర్శలతో అగ్నిపర్వతం బద్దలైనట్లుగా సెగలు పుట్టిస్తోంది. తన తండ్రికి లేఖ, లీక్ తరువాత మీడియాతో మాట్లడిన కవిత బిఆర్ఎస్‌లో తన తండ్రి కేసీఆర్ దేవుడని, ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలున్నాయని, ఆ దెయ్యాల వల్ల పార్టీ నష్టపోతోందని గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ తరువా?త అనేకసార్లు నేరుగా పార్టీపై విమర్శలు చేసినప్పటికీ ఒక్క జగదీష్ రెడ్డి ప్రస్తావన తప్ప, బీఆర్ ఎస్ లో ఎవరినీ పేర్లు చెప్పలేదు. నేరుగా పేర్లు ప్రస్తావించి తీవ్ర స్దాయిలో విమర్శించలేదు. తాజాగా కవిత మాట్లడుతూ హరీష్ ,సంతోష్ వారి స్వార్ధం కోసం తన తండ్రిని వాడుకున్నారని, ఇప్పుడు సిబిఐ ఎంక్వరీ వరకూ పరిస్దితి తీసుకొచ్చారని విరుచుకు పడ్డారు. కవిత తాజాగా విమర్శల నేపధ్యంలో బిఆర్ ఎస్ లో విభేదాలు పీక్స్ చేరుకున్నాయని క్లారిటీ వచ్చినట్లయ్యింది. అంతేకాదు సొంత బావ హరీష్ రావుతో ఇకపై డైరెక్ట్ పొలిటికల్ వా?ర్ కు తాను సిద్దంగా ఉన్నాననే సంకేతాలిచ్చినట్లుగా తెలుస్తోంది. ఈరోజు వరకూ కేటీఆర్ కు కవితకు మధ్య చెడిందని, కేటీఆర్ పై కక్షతోనే ఇలా మాట్లడుతోందనే ఊహాగానాలకు చెక్ పెట్టేలా తెరపైకి హరీష్ పేరు తెచ్చి, నా కక్ష అన్నపై కాదు బావపై అన్నట్లుగా కవిత వ్యాఖ్యలతో ఓ క్లారిటీ వచ్చిందనే టాక్ వినిపిస్తోంది. కవిత వ్యాఖ్యలు తరువాత బీఆర్ ఎస్ లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. కేసీఆర్ పై సిబిఐ ఎంక్వరీ వేసిన తరువాత బిఆర్ ఎస్ పార్టీ ఉంటే ఎంత , పోతే ఎంత.. అంటూ కవిత అన్న మాటలు ఏకంగా పార్టీనేతల్లో తీవ్ర ఆగ్రహనికి కారణమైనట్లు తెలుస్తోంది. కవిత వర్సెస్ హరీష్ రావు వివాదంలో పార్టీ మద్దతు హరీష్ కే నంటూ బిఆర్ ఎస్ సోషల్ మీడియా పోస్టుల ద్వారా క్లారిటీ ఇస్తోంది. ఇదిలా ఉంటే కాళేశ్వరం పై సిబిఐ అంటూ కాంగ్రెస్ పా?ర్టీ ఇచ్చిన ఊహించని షాక్ లో ఉన్న బిఆర్ ఎస్ నేతలకు అంతకు మించి అన్నట్లుగా తాజాగా కవిత చేసిన విమర్శలపై హరీష్ రావు, సంతోష్ లు ఎలా స్పందిస్తారో చూడాలి.

# మంత్రిగా మహ్మద్ అజారుద్దీన్



**హైదారాబాద్ :** టీమిండియా మాజీ కెప్టెన్, కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్ తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవుతున్నారు. తెలంగాణ కేబినెట్ ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ కోటా కింద అజారుద్దీన్ ను శాసనమండలి కి నామినేట్ చేయాలని నిర్ణయించడంతో మంత్రి పదవి ఖాయమని చర్చ ఊపందుకుంది. కొన్ని వారాల కిందట తాను జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తానని అజారుద్దీన్ ప్రకటించడంతో పార్టీ నేతలు సైతం ఆశ్చర్యపోయారు. ఆయనకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్సీ చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం.2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓడిపోయిన తర్వాత ఆయన మరోసారి బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. వాస్తవానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ సీటు ఖాళీ అయింది. దాంతో తాను మళ్లీ పోటీ చేస్తానని, అధిష్టానం తనకే సీటు ఇస్తుందని అజారుద్దీన్ పేర్కొన్నారు. ఢిల్లీకి వెళ్లి సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను సైతం అజారుద్దీన్ కలిసి చర్చించడం కలిసొచ్చింది. ఎమ్మెల్సీ పదవికి నామినేట్ కావడంపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజారుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. అజారుద్దీన్ సోషల్ మీడియా ఎక్స్ లో ఇలా రాసుకొచ్చారు. “తెలంగాణ లో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీ పదవికి నామినేట్ చేయాలన్న కేబినెట్ నిర్ణయాన్ని నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. తనపై నమ్మకం ఉంచిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కె.సి. వేణుగోపాల్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు” తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు కూడా ధన్యవాదాలు తెలిపారు. “నేను పార్టీకి నిజాయితీగా, అంకితభావంతో ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉన్నాను” అని అజారుద్దీన్ రాసుకొచ్చారు.ఐఏఎన్ఎస్ఓ నివేదికలో అజారుద్దీన్ ఎమ్మెల్సీగా నామినేట్ అవ్వడం ద్వారా రాష్ట్ర మంత్రివర్గంలో చేరేందుకు ఆయనకు మార్గం సుగమం అవుతుందని పేర్కొంది.

తెలంగాణలో ఎంతమంది మంత్రులు ఉన్నారు

ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి సహా 14 మంది మంత్రులు తెలంగాణ ప్రభుత్వంలో ఉన్నారు. ఇంకా ముగ్గురికి మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉంది. తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యే ముందు మహ్మద్ అజారుద్దీన్ ఉత్తరప్రదేశ్ లోని మొరాదాబాద్ నుంచి ఎంపీగా (2009-2014) చేశారు. 2019లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 27వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. కాగా, 62 ఏళ్ల మహ్మద్ అజారుద్దీన్ భారత్ తరఫున 99 టెస్టులు, 334 వన్డే మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించారు. ఆయన టెస్టుల్లో 6215 పరుగులు, వన్డేల్లో 9378 పరుగులు చేశారు

# లోకల్ కండిషన్స్ ఫాలో అవ్వాల్సిందే




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక రిజర్వేషన్ విధానం అమల్లో ఉంది. ఇది స్థానిక, స్థానికేతర విద్యార్థుల మధ్య సమాన అవ కాశాలను కల్పించడానికి రూపొందించబడింది. ముఖ్యంగా వైద్య విద్య చదవాలనుకునే వారికి సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో చదివిన వారు మాత్రమే స్థానికులుగా పరిగణిం చబడతారని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు ప్రకారం నాలుగేళ్ల విద్యను రాష్ట్రంలోనే అభ్యసించాలి. ఇది వరకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను చీఫ్ జస్టిస్ బీఆర్ గవాన్ నేతృత్వంలోని ధర్మా సనం పక్కన పెడుతూ ఈ సంచలన తీర్పును వెలువరించింది. తెలంగాణలో వైద్య విద్యలో స్థానికతకు ప్రాధాన్యం ఇవ్వాలన్న అంశంపై సుదీర్ఘకాలంగా చర్చ సాగింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 33 ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ తీర్పులో వెల్లడించింది. దీని వ్ ఎంసీహెచ్, ఎంఎస్, ఎంబీబీఎస్, పీజీ కోర్సుల్లో స్థానిక అభ్యర్థులకే ప్రాధాన్యం లభిస్తుంది.కనీసం నాలుగేళ్లపాటు ఆ రాష్ట్రంలో చదివినవారే స్థానికులుగా అర్హత సాధిస్తారని కోర్టు స్పష్టం చేసింది. దీంతో తెలంగాణలో చదివిన విద్యార్థులకే మెడికల్ కాలేజీల్లో సీట్లు పొందడంలో అధిక అవకాశం ఉంటుంది. ఇతర రాష్ట్రాల అభ్యర్థులు మాత్రం కేవలం ఆల్ ఇండియా కోటా కింద లభించే 15 శాతం సీట్లకే అర్హులు అవుతారు. మిగిలిన 85 శాతం సీట్లు పూర్తిగా స్థానిక విద్యార్థులకే కేటాయించబడతాయి.న్యాయమూర్తుల అభిప్రాయం ప్రకారం వైద్య విద్య ఒక రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుసంధానమై ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరతను పూరించాలంటే.. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరమని పేర్కొన్నారు. ఈ తీర్పుతో తెలంగాణలో చదువుకున్న వారికి మెరుగైన అవకాశాలు లభించగా.. ఇతర రాష్ట్రాల విద్యార్థులకైతే ప్రవేశ అవకాశాలు తగ్గిపోతాయి. ప్రస్తుతం తెలంగాణలోని విద్య, ఉద్యోగాల్లో 95 శాతం సీట్లు స్థానిక అభ్యర్థులకు కేటాయిస్తారు. మిగిలిన 5 శాతం సీట్లు స్థానికేతర విద్యార్థులకు లభిస్తాయి. వీటిలో కూడా స్థానికులు పోటీపడే అవకాశం ఉంటుంది. అయితే.. ఒకటవ తరగతి నుంచి 7వ తరగతి వరకు వరుసగా నాలుగు సంవత్సరాలు ఏదైనా జిల్లాలో చదివితేనే ‘లోకల్ క్యాండిడేట్’ హోదా వస్తుంది. ఈ నిబంధన ప్రకారం ఎంపికలు జరుగుతాయి. వైద్య విద్యలో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు తెలంగాణలో చదివిన వారు మాత్రమే స్థానికులుగా పరిగణించనున్నారు.

## ఐటీ కారిడార్ లో ప్రజా రవాణా సేవల విస్తరణ

**త్వరలోనే 275 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి**

**ఐటీ సంస్థలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు**

**టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్**

**ఐటీ సంస్థల ప్రతినిధులతో సమావేశం**

**హైదరాబాద్ :** ఐటీ కారిడార్ లో ప్రజా రవాణా సేవలను మరింతగా విస్తరిస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఐటీ కారిడార్ లో ప్రస్తుతం 200 ఎలక్ట్రిక్ బస్సులు సేవలందిస్తుండగా.. త్వరలోనే మరో 275 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ), అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా(అసోచామ్), తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్(టీఎఫ్ఎంసీ) సంయుక్తంగా ఐటీ కారిడార్ లో మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనపై సాఫ్ట్వేర్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాయి. హైదరాబాద్ హైటెక్ సిటీలోని టెక్ మహీంద్ర క్యాంపస్లో సోమవారం సాయంత్రం జరిగిన ఈ సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఐటీ కారిడార్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల రవాణా అవసరాలకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఉద్యోగులకు క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఐటీ కంపెనీలకు అద్దెకు బస్సులను ఇచ్చే సదుపాయాన్ని కల్పించామని వెల్లడించారు. ఎలక్ట్రిక్ బస్సులతో పాటు మెట్రో డీలక్స్ బస్సులను అద్దెకు ఇస్తున్నామని, ఐటీ సంస్థలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.ప్రైవేట్ వాహనాల వినియోగం వల్ల ఐటీ కారిడార్ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవడం ఒక్కటే ట్రాఫిక్ నివారణకు ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ప్రతి ఐటీ సంస్థ కూడా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించాలని, ఉద్యోగులకు ఆ దిశగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకునే ఉద్యోగులకు ప్రోత్సహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో ఐటీ కారిడార్ లో అందిస్తోన్న రవాణా సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. ఐటీ కారిడార్ లో మెరుగైన రవాణా సేవల కోసం పలు ఐటీ సంస్థల ప్రతినిధులు సలహాలు, సూచనలు ఇవ్వగా.. వాటిని పరిగణలోకి తీసుకుంటామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోచామ్ సౌతర్న్ సెక్టార్ కో చైర్మన్, వర్చుసా వైస్ ప్రెసిడెంట్ కృష్ణ ఎదుల, టీఎఫ్ఎంసీ ప్రెసిడెంట్ సత్యనారాయణ మదాల, హెచ్ఆర్ హెడ్, టెక్ మహీంద్రా వినయ్ అగర్వాల్, ఆర్టీసీ ఈడీలు ముని శేఖర్, రాజశేఖర్, సిటీఎం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (సెప్టెంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈమేరకు పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## మా సంస్థపై దుస్ప్రచారంచేస్తే సహించేది లేదు

**ఏపి,మునీబాయిలో మా సంస్థపై వేసిన కేసులో కోర్టులు ఫైల్ స్వీకరించలేదు**

**మా సంస్థకు జగిత్యాల పోలీసుల క్లిన్ ఛీట్**

**చట్ట బద్ధతను శంకించడం తగదు**

**సేవా సంస్థలు ట్రస్ట్ ఆక్ట్ పరిధిలోకి రావనీ ముంబాయి హైకోర్టు వ్యాఖ్యమా సంస్థకు లీగల్ డాక్యుమెంట్లున్నాయి**

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు నక్క గనీగారం**

**జగిత్యాల :** రెండు తెలుగు రాష్ట్రాల్లో మా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు, భాధితుల పక్షాన న్యాయం కోసం పోరాడితే జిర్ణించుకోలేని కొందరు వ్యక్తులు మా సంస్థపై దుస్ప్రచారం చేయడాన్ని సహించేదిలేదని జాతీయ మానవ హక్కుల మండలి రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం తేల్చి చెప్పారు.మంగళవారం సంస్థ సభ్యులతో కలిసి జగిత్యాలలో రాష్ట్ర అధ్యక్షులు గంగారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వేయి మంది సభ్యులతో సంస్థ తెలుగు రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ భాధితుల పక్షాన నిలబడుతూనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.మా సంస్థపై కొందరు తప్పుడు సమాచారంతో న్యాయస్థానాలకు వెళ్ళితే ఏపీ, ముంబాయి హైకోర్టులు ఫైల్ స్వీకరించలేదని చెప్పారు.గత 9 నెలలనుండి మా సంస్థపై ఫేక్ అంటూ నిరాధారంగా ఆరోపణలు చేయడమే కాకుండా పోలీసులు, రిజిస్ట్రార్ శాఖ అధికారులకు పిర్యాదులు చేసినప్పటికి జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ లోతుగా విచారించి మా సంస్థ డాక్యుమెంట్లన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయని లెటర్ ద్వారా క్లిన్ చిట్ ఇచ్చిన విషయం తప్పుడు పిర్యాదుదారులకు తెలియకపోవడం విచారకరమన్నారు.సేవా సంస్థలు ట్రస్ట్ ఆక్ట్ పరిధిలోకి రావని ముంబాయి హైకోర్టు వ్యాఖ్యనించిందని గంగారం గుర్తు చేశారు.అన్నీ రకాల డాక్యుమెంట్లు ట్రస్ట్ నిబంధన లకు అనుగుణంగా ఉన్న మాసంస్థ చట్ట బద్ధతను శాంకించడం తగధన్నారు.ప్రజల మధ్యల ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే, అన్యాయం జరిగిన వారి పక్షాన నిలబడి మా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తునీటే కళ్ళుండి చూడలేని కబోదులు కొందరు మాపై ఆరోపణలు చేయడం వారి వివేకానికే వదిలేస్తున్నామని గంగారం స్పష్టం చేశారు.మాపై దుష్ప్రచారం చేస్తున్న వారు నడుపుతున్న సంస్థపై జాతీయ మానవ హక్కుల కమిషన్ లో కేసు నడుస్తున్న విషయాన్ని మర్చిపోయి మాపై ఆరోపణలు చేయడాన్ని రెండు తెలుగు రాష్ట్రాలా ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల ఆదరణ పొందుతున్న మా సంస్థ భవిష్యత్ లో ఎలాంటి వ్యాఖ్యలు చేసిన న్యాయపరంగా చూసుకుంటామని, మేము లీగల్ గా ఉన్నామని తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.ఈ సమావేశంలోఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి, ద్యాగల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కొక్కుల ప్రభాకర్, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ సంగెపు ముత్తు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్, ఫార్మర్ కోర్టు స్టేట్ కన్వీనర్ పాదం కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం

## రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా రజని

**జగిత్యాల :** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ గా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన, విద్యా వేత్త దాసరి రజని నియమితులయ్యారు.రజని ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రజనీ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో నియమించిన అట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బిసి సంక్షేమ సంఘానికి కృషి చేస్తా అన్నారు. అందరికీ అందుబాటులో ఉండి బీసీ సంక్షేమ సంఘం మహిళల అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు.రజనీ నియామకం పట్లభారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సీ ఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, నరెందుల శ్రీనివాస్,ఎడమల వెంకట్ రెడ్డి, వేముల దేవరజమ్, వేముల పొచమల్లు, కొత్తకొండ బలాన్నా, బండారి మల్లికార్జున్, వీరన్న ,బొంధుకురి శ్రీనివాస్,బశెట్టి దుబ్బరజనీ, తదితరులు హర్షం వ్యక్తం చేస్తు రజనిని సన్మానించారు.

## ఆచంటలో ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు

**ఆచంట :** జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఆచంట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు హాజరై కేక్ కట్ చేసి బిర్యానీ ప్యాకెట్లు,స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

# ఉత్తరాదిన కుండపోత

-మొదటిపేజీ తరువాయి
అప్రమత్తమయ్యారు.
యమునా నది గరిష్ఠ స్థాయి నీటిమట్టం 205.33 అడుగులు కాగా, దిల్లీ పాత రైల్వే వంతెన వద్ద 205.8 అడుగుల ఎత్తులో ప్రవహిస్తోంది. గంట గంటకూ ప్రవాహం పెరుగుతోంది. వరద కారణంగా దిల్లీలోని యమునా నగర్, మయూర్ విహార్ సహా పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఇళ్లలోని వస్తువులు వరద నీటిలో తేలియాడాయి. నడుము లోతు వరద నీటిలో ప్రజలు తమ దుస్తులు, మిగిలిన ఇతర వస్తువులను నెత్తిన పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. వరద ప్రభావం ఎక్కువ ఉన్న చోట పడవల్లో సురక్షిత ప్రాంతాలకు వెళ్లారు. మరిన్ని ప్రాంతాలకు ముప్పు పొంచి ఉండగా, సీఎం రేఖా గుప్తా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. యమునా నది నీటిమట్టంపై ఆరా తీసిన ఆమె, ముందు జాగ్రత చర్యల్లో భాగంగా ముప్పు ఉన్న ప్రాంతాల్లోని ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

**యూపీలో భారీ వర్షాలు**

ఉత్తర్‌ప్రదేశ్‌లోనూ వర్షాలు దంచి కొడుతున్నాయి. యమునా నది నీటి మట్టం పెరగడంతో నోయిడాలోని యాకుబ్‌పూర్ ప్రాంతంలో ఇళ్లు నీట మునిగాయి. నడుము లోతు నీళ్లు రావడంతో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఉత్తరాఖండ్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఉదమ్?సింగ్ నగర్ జిల్లాలోని ఖతిమాలో సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. హిమాచల్‌ప్రదేశ్‌లోనూ భారీ వర్షాల కారణంగా రైలు సర్వీసులు నిలిచిపోయాయి. ఆరు జాతీయ రహదారులు సహా 1,311 రోడ్లను మూసివేశారు. పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

**పంజాబ్?లో వర్ష బీభత్సం**

భారీ వర్షాల కారణంగా పంజాబ్‌లో లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలోనే ఉన్నాయి. వరదల నేపథ్యంలో వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అమృత్‌సర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో బోట్‌ల ద్వారా సహాయక చర్యలు నిర్వహిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా పంజాబ్‌లోని 10 జిల్లాల్లో వరద ప్రభావం కొనసాగుతోంది. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశముందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సీఎం భగవంత్ మాన్ సూచించారు. మరోవైపు హరియాణాలోనూ వర్షాలు దంచికొడుతున్నాయి. అంబాలా, గురుగ్రామ్‌లలో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గురుగ్రామ్‌లో గత రాత్రి 24 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించిపోగా వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. భారీ వర్షాల నేపథ్యంలో తాజాగా గురుగ్రామ్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

**జమ్మూకశ్మీర్?లో వానల జోరు**

జమ్మూకశ్మీర్‌లో పలు చోట్ల జోరు వానలు పడుతున్నాయి. డోడా జిల్లా భద్రవాహ్‌లో భారీ వర్షం కురిసింది. ఉదంపుర్ సహా సమీప ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో శ్రీ మాతా వైష్ణోదేవి యాత్ర వరుసగా ఎనిమిదో రోజు నిలిచిపోయింది. చీనాబ్ నదిలో నీటి మట్టం పెరగడంతో గేట్లను తెరిచి నీటిని కిందకు వదులుతున్నారు.

**రాజస్థాన్?లో పొంగిపొర్లుతున్న కాలువలు**

రాజస్థాన్ దౌసాలో కాలువలు పొంగి వరద రోడ్లపైకి చేరుతోంది. సోమవారం దౌసాలో 17.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు. హరిపుర డ్యాంలోకి భారీగా వరద నీరు చేరుతుండగా అధికారులు అప్రమత్తమయ్యారు. ఉత్తర భారత్‌లో మరో 7 రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు.

# ప్రైవేట్ ఫామ్‌హౌస్‌కు మారిన ధన్‌ఖడ్

భారత మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సోమవారం తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. ఈ క్రమంలోనే సౌత్ దిల్లీలో ఛతర్‌పుర్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు ఫామ్‌హౌస్‌కు షిఫ్ట్ అయ్యారు. ధన్?ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన ఆరు వారాల తర్వాత అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. ఆయన ఈ నివాసంలో దాదాప 15 నెలలు ఉన్నారు. అయితే మాజీ ఉపరాష్ట్రపతికి టైప్-8 అధికారిక నివాసం కేటాయిస్తారు. సాధారణంగా టైప్?-8 బంగ్లాను సీనియర్ కేంద్ర మంత్రులు లేదా జాతీయ పార్టీల అధ్యక్షులకు కేటాయిస్తారు. ఈ నివాసం కేటాయించే వరకు ఆయన తాత్కాలికంగా అక్కడే ఉంటారని అధికారులు ఓ వార్తా సంస్థకు తెలిపారు. కాగా, ప్రస్తుతం ధన్?ఖడ్ షిఫ్ట్ అయిన ఫామ్?హౌస్ ఐఎన్‌ఎల్‌డీ నేత అభయ్ చౌతాలాకు చెందినదిగా సమాచారం.

**మధ్యలోనే రిటైర్మెంట్**

ఆరోగ్య కారణాలు వల్ల ధన్?ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు జులై 21న ప్రకటించారు. అదే రోజు ఆయన పదవి నుంచి తప్పుకున్నారు. అప్పటి నుంచి ధన్?ఖడ్ ప్రజా జీవితానికి దూరంగా ఉంటున్నారు. ఆయన ఇప్పటివరకు పార్లమెంట్ హౌస్ దగ్గర్లోని ఉపరాష్ట్రపతి భవనంలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన తన సమయాన్ని కుటుంబ సభ్యులతో గడుపుతున్నారు. ఆయన టేబుల్ టెన్నిస్ ఆడుతున్నారని, యోగా సాధన చేస్తున్నారని ధన్‌ఖడ్ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. కాగా, ఇటీవల ఆయన మాజీ ఎమ్మెల్యే పింఛనుకు దరఖాస్తు చేసుకున్నారు.

**మాజీ ఉపరాష్ట్రపతికి కల్పించే సౌకర్యాలు**

భారత ఉపరాష్ట్రపతిగా పనిచేసిన వారికి రిటైర్మెంట్ తరువాత పెన్షన్?తో పాటు ఉండడానికి బంగ్లా ఇస్తారు. ఇంకా పలు ఇతర సౌకర్యాలు కూడా కల్పిస్తారు. అవేంటంటే? నిబంధనల ప్రకారం, ఉపరాష్ట్రపతిగా 2 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పనిచేసిన వారికి, రిటైర్మెంట్? అయినా లేదా రాజీనామా చేసినా కూడా పెన్షన్ పొందడానికి అర్హత ఉంటుంది

2018 బడ్జెట్?లో నిర్ణయించిన విధంగా, భారత ఉపరాష్ట్రపతి జీతం సంవత్సరానికి రూ.48 లక్షలు. దీని ఆధారంగానే మాజీ ఉపరాష్ట్రపతి ధన్?ఖడ్?కు నెలవారీ పెన్షన్ లభిస్తుంది

సాధారణంగా ఉపరాష్ట్రపతి జీతంలో 50-60 శాతాన్ని జపెన్షన్?గా ఇస్తారు. ఈ లెక్కన ధన్?ఖడ్?కు రూ.2 లక్షల కంటే ఎక్కువ పెన్షన్ వస్తుంది

అలాగే మాజీ ఉపరాష్ట్రపతి ఉండడానికి టైప్?-8 ప్రభుత్వ బంగ్లా కేటాయిస్తారు

ఉచిత విమాన, రైలు ప్రయాణ సౌకర్యాలు ఉంటాయి

ఉచిత వైద్యం పొందవచ్చు. మరీ ముఖ్యంగా వ్యక్తిగత ప్రైవేట్? వైద్యుడిని అందుబాటులో ఉంచుతారు

మాజీ ఉపరాష్ట్రపతికి ఇద్దరు వ్యక్తిగత సహాయకులు (పీఏ)లను కూడా కేటాయిస్తారు. అలాగే ఉపరాష్ట్రపతి జీవిత భాగస్వామికి కూడా ఒక ప్రైవేట్ కార్యదర్శిని ఇస్తారు

మాజీ ఉపరాష్ట్రపతికి ఇచ్చిన బంగ్లా విద్యుత్, నీటి బిల్లులు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది

ఈ విధంగా అనేక రకాల బెనిఫిట్స్ మాజీ ఉపరాష్ట్రపతులకు ఉంటాయి

రాజకీయ ప్రస్థానం

గతంలో ధన్?ఖడ్ రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1993 ఎలక్షన్?లో కిషన్‌గఢ్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందారు. ఆ సమయంలో రూల్స్ కమిటికీ సభ్యుడిగానూ పనిచేశారు. నిబంధనల ప్రకారం, రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేలు రూ.35వేల పింఛనుకు అర్హులు. వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపుదల ఉంటుంది. 70 ఏళ్లు దాటిన మాజీ సభ్యుడికి 20 శాతం, 80 ఏళ్లు దాటితే 30 శాతం అదనపు పింఛను అందుతుంది. దీంతో 74 ఏళ్ల ధన్‌ఖడ్‌కు రూ.42 వేలవరకు పింఛను లభించనుంది.

# రాష్ట్రంలో 27,470 టన్నుల యూరియా సరఫరా

-మొదటిపేజీ తరువాయి
టన్నుల యూరియా వస్తుందని అధికారులు తెలిపారు. రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను సూచించారు. వరదల వల్ల కలిగిన పంటనష్టంపై 5 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని అధికారులకు మంత్రి తుమ్మలను ఆదేశించారు. సమస్యలను విన్నవించేందుకు దిల్లీకు పయనం : యూరియా సమస్యపై కేంద్రంతో చర్చలు జరిపేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం దిల్లీ వెళ్లనున్నారు. దీనితోపాటు వరద నష్టం, యూరియా సమస్య, వ్యవసాయం, ఉద్యాన సమస్యలను విన్నవించేందుకు కేంద్రమంత్రులను కలవనున్నారు.
యూరియా కోసం రైతుల కష్టాలు : గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా యూరియా కోసం రైతులకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మెదక్ జిల్లా చేగుంట మండలంలో యూరియా కోసం అన్నదాతలు రైతు వేదిక నుంచి రైల్వే లైన్ క్రాసింగ్ వరకు బారులు తీరిన రైతులు నెల రోజులుగా కష్టాలు తీరడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిలప్‌చెడులో యూరియా కోసం రైతులు రాత్రి నుంచి దుకాణం వద్ద బారులు తీరారు.
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద క్యూలైన్లలో వేచి చూసిన రైతులు యూరియా బస్తాలు వస్తున్నప్పటికీ అరకొరగా పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని పలు సెంటర్లలో అన్నదాతలు యూరియా కోసం బారులు తీరారు. ఉదయం ఆరు గంటల నుంచి క్యూలో నిలబడినా యూరియా లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో అన్నదాతలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.
వదంతులతో రైతుల మధ్య తోపులాట : వరంగల్ జిల్లా రాయపర్తి, కల్లెడ ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద రైతులు తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. అధిక సంఖ్యలో కేంద్రాల వద్దకు రావడంతో యూరియా దొరికందన్న వదంతులతో రైతుల మధ్య తోపులాట జరిగింది. మంగళవారపేటలో యూరియా కోసం చెప్పులరిగేలా తిరిగి విసుగుచెందిన రైతులు జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడలో యూరియా కోసం అన్నదాతలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కొత్తగూడ మండలం పొగళ్లపల్లి ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ముందు తెల్లవారక ముందే రైతులు బారులు తీరారు. యూరియా కోసం వచ్చిన రైతుకు ఫిట్స్ వచ్చి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. రైతులు గంటల తరబడి లైన్లో నిలబడి సొమ్మసిల్లి పోయారు. ములుగు జిల్లాలో వేకువజామునే సహకార సంఘం కార్యాలయాల ఎదుట బారుతు తీరారు. ఇంత కష్టం ఎన్నడూ లేదని ఇప్పుడు ఎందుకు వస్తుందని వాపోయారు.
జాతీయ రహదారిపై రాస్తారోకో : ఖమ్మం జిల్లా ఇల్లందులో యూరియా కష్టాలు తప్పడం లేదు. క్యూలైన్లలో చెప్పులు పెట్టి నిరీక్షించారు. జిల్లాలో యూరియా కొరతతో ఆగ్రహించిన రైతులు ఖమ్మం-సత్తుపల్లి జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. అధికారులు సర్దిచెప్పి ఒక్కో బస్తా చొప్పున పంపిణీ చేశారు. మంచిర్యాల జిల్లా చెన్నూరులో గంటలతరబడి యూరియా కోసం ఎదురుచూసిన విసుగుచెందిన రైతులు రోడెక్కారు. కరీంనగర్ జిల్లా కురిక్యాలలో రైతులు రాస్తారోకో చేశారు. 10 ఎకరాలు సాగు చేస్తే ఒక్క యూరియా బస్తా ఇస్తున్నారంటూ వాపోయారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేటలో యూరియా కావాలంటూ రైతులు రోడ్డెక్కి రాస్తారోకో చేపట్టారు. ఆగ్రో రైతు సేవా కేంద్రానికి ఒక్కసారిగా వందల మంది రైతులు క్యూలైన్‌లో చెప్పులు, రాళ్లు ఉంచి దీనంగా ఎదురుచూశారు.

# పొంచి ఉన్న ప్రమాదం

**హైదరాబాద్ :** తెలంగాణను భారీ వరదలు ముంచెత్తాయి. గత కొద్ది రోజుల నుంచి భారీ వర్షాలు పడుతుండటంతో పాటు క్లైడ్ బరస్ట్ జరగడంతో కొన్ని జిల్లాల్లో నీరు నిలిచిపోయింది. అనేక ప్రాంతాలు నీట మునిగిపోయాయి. ప్రధానంగా మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వరద తీవ్రత ఎక్కువగా ఉంది. వరద నీరు ఇంకా తొలిగిపోలేదు. ఇంకా కొన్ని ప్రాంతాలు నీటిలోనే నానుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో వరద నీరు తొలిగిపోలేదు. కొద్దిగా శాంతించిన చోట ఇళ్లలో బురద పేరుకుపోయింది. దీంతో వ్యాధుల వ్యాప్తి జరిగే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతుంది. కలుషిత నీరు తాగడంతో పాటు దోమల కారణంగా అనేక రకాలైన వ్యాధులు వ్యాపించే అవకాశాలున్నాయని వైద్య నిపుణులు చెబుతన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు మరియు వరదలు తెలంగాణను అతలాకుతలం చేశాయి. నదులు, వాగులు, కాల్వలు ఉప్పొంగాయి. రైల్వే ట్రాక్ లు కూడా కొట్టుకుపోయాయి. పంట పొలాలల్లో ఇసుక మేట వేసింది. ఇళ్లలోకి నీరు చేరి బురద మయంగా మారింది. ఇప్పుడిప్పుడే పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు బయలుదేరిన వారు కొందరయితే మరికొందరు వరద నీటిలోనే ఇళ్లలోనే కాలం గడుపుతున్నారు. మెదక్ జిల్లాలో రెండు రోజుల పాటు అరవై సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని వాతావరణ శాఖ చెప్పింది. ఇళ్లూ, వాగులూ ఏకమయ్యాయి. అయితే ఇప్పుడు వరద తగ్గుముఖం పట్టినా వ్యాధుల ప్రమాదం పొంచి ఉందని ఆందోళన అధికంగా ఉందివరదల తర్వాత ఎక్కడైనా వ్యాధులు సులువుగా సంక్రమిస్తాయి.కలుషిత నీటిని తాగడం వల్ల, దోమల కారణంగా అనేక రకాల వ్యాధులు వస్తాయి. అందులోనూ పశువులు కూడా పెద్ద సంఖ్యలో మరణించడంతో జంతు కళేబరాలనుంచి వచ్చే ఇన్ ఫెక్షన్లు కూడా మనుషులకు సోకే ప్రమాదముంది. ప్రజారోగ్యం ఇప్పుడు ప్రమాదంలో పడినట్లయింది. వరద నీరు ఎక్కువ కాలం నిలిచిపోవడం వల్ల దోమల వ్యాప్తితో చికెన్ గున్యా, కలరా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సంక్రమించే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే వరద బాధిత ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అలాగే రక్షిత మంచినీటిని వరద బాధితులకు కొన్ని రోజుల పాటు అందచేయాలని కోరుతున్నారు. పారిశుద్ధ్యం దెబ్బతినడం, అపరిశుభ్రవాతావరణంతో రోగాలు సంక్రమించే అవకాశముందని చెబుతున్నారు. ప్రభుత్వం ఈ దిశగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

## ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం

-మొదటిపేజీ తరువాయి
ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు. "భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని ఈ ప్రభుత్వం కొనసాగిస్తోంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలి"అని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

## కేసీఆర్ ఆదేశాలతో కవిత సస్పెన్షన్



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. గత కొంతకాలంగా పార్టీ లైన్ దాటి ఆమె వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కవిత వ్యాఖ్యలతో పార్టీకి నష్టం కలుగుతోందనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది.
కవిత ప్రవర్తిస్తున్న తీరు తెన్నులు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నష్టం కలిగించే రీతిలోఉన్నందున బీఆర్ఎస్ అధిష్టానం తీవ్రంగా పరిగణించిందని, తక్షణమే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని ప్రధాన కార్యదర్శి టీ రవీందర్‌రావు, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ మెంబర్ సోమ భరత్‌కుమార్ పేరిట లేఖ విడుదలైంది.
బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల నుంచి కవితకు పార్టీకి మధ్య గ్యాప్ మొదలైంది. కేసీఆర్ ప్రసంగంపై ఆమె బహిరంగ లేఖ విడుదల చేయడం కలకలం రేపింది. అటుపై సోదరుడు.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైనా ఆమె అసంతృప్తి వ్యాఖ్యలు చేశారు. ఇక.. లిల్లీపుట్ అంటూ మాజీమంత్రి జగదీష్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా.. హరీష్‌రావు, సంతోష్‌రావులను ఉద్దేశించి తీవ్ర ఆరోపణలే చేశారామె.
వేటుపై కవిత రియాక్షన్.. సర్వత్రా ఉత్కంఠ
హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ సస్పెన్షన్ విధించడంతో ఎమ్మెల్సీ కవితపై భవిష్యత్ కార్యాచరణపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ ఉత్కంఠకు తెరదించుతూ రేపు (బుధవారం) మధ్యాహ్నం 12గంటలకు కవిత మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో కవిత తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో పార్టీ నుంచి కవితను స్పస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కవిత పార్టీకి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే అంశాన్ని హైలెట్ చేస్తూ బీఆర్ఎస్ నోట్‌ను విడుదల చేసింది. ఆ నోట్‌లో కవితపై వేటు గల కారణాల్ని ప్రస్తావించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేసే యోచనలో ఉన్నారని తెలుస్తోంది. తనని సస్పెండ్ చేస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కవిత ఈ కీలక నిర్ణయం తీసుకోనున్నారని సమాచారం. ఇదే అంశంపై కవిత స్వయంగా మీడియా ఎదుట వెల్లడించే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా అంశంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## వాళ్ల ఆస్తుల తగాదాలతో మాకేం సంబంధం లేదు



**హైదరాబాద్:** భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. "కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదు"అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

# రెండు కత్తుల సావాసం!

ఒకవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల మోత.. మరోవైపు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్త పరిస్థితుల నేపథ్యంలో ఒకే ఒరలోని రెండు కత్తులైన భారత్, చైనాల స్నేహం ఆసక్తి కలిగిస్తోంది. షాంఘై సహకార సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ చైనాకు వెళ్లడం.. ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం కావడం.. అది సానుకూలంగా జరగడం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. అమెరికా సుంకాల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఈ దేశాలు.. దానికి గట్టిగా సమాధానం చెప్పే దిశగా ప్రయత్నాలు చేయవచ్చని అంటున్నారు. శతాబ్దానికి ఒకసారి రూపాంతరం చెందే దశలో ప్రస్తుత ప్రపంచం ఉందని, దీంతోపాటు ఆర్థిక వ్యవస్థల అస్తవ్యస్త పరిస్థితుల్లో మోదీని రైట్ ఛాయిస్‌గా చైనా అధ్యక్షుడు పేర్కొనడం శుభపరిణామమే. రెండు దేశాల్లోని 280 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా సహకారం అందించుకుంటామని మోదీ వ్యాఖ్యానించడం విశేషం. వాస్తవానికి ఆసియాలోని ఈ రెండు పెద్ద దేశాల మధ్య సరిహద్దు వివాదాలు, ప్రాంతీయ ఆధిపత్య పోరు దీర్ఘకాలంగా కొనసాగుతున్నాయి. ఇప్పుడు అమెరికాపై వ్యతిరేకత వారిని ఏకం చేస్తోంది.

**అమెరికా తీరుతోనే..**

భారత్, అమెరికాల మధ్య దౌత్యపరంగా అనేక ఏళ్లపాటు జరిగిన ప్రయత్నాల కారణంగా ఇటీవల రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యాయి. వాటన్నింటినీ ట్రంప్ సుంకాలు దెబ్బతీశాయి. రష్యా నుంచి చమురు కొంటుందనే కారణంతో ఆగస్టు నెలాఖరులో భారత్‌పై సుంకాలను ఆయన 50శాతానికి చేర్చారు. అదే సమయంలో చైనాను మాత్రం ఆయన వదిలేశారు. మరోవైపు ఏక ధ్రువ ప్రపంచంవల్లే ఈ సమస్యలు వస్తున్నాయని భారత్, చైనా భావించాయి. అందుకే బహుళ ధ్రువ ప్రపంచంగా మార్చాలని అవి ప్రయత్నాలు ప్రారంభించాయి. వాస్తవానికి 2024 అక్టోబరులో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగానే భారత్, చైనా సంబంధాల్లో కదలిక ప్రారంభమైంది. అప్పట్లో మోదీ, జిన్‌పింగ్ భేటీ అయి సహకారానికి అంగీకరించారు. వివాదాస్పద సరిహద్దుల్లో నిస్సైనికీకరణకు ఆమోదం తెలిపారు. ఇటీవలి కాలంలో రెండు దేశాల మధ్య నేరుగా విమానాలను నడిపేందుకూ అంగీకారం కుదిరింది. పశ్చిమ టిబెట్‌లోని ఆధ్యాత్మిక



క్షేత్రాలను సందర్శించేందుకు భారతీయులను అనుమతించాలని చైనా నిర్ణయించింది. రెండు దేశాలు పర్యాటక వీసాలను జారీ చేస్తున్నాయి.

**విశ్వాసం నెలకొంటుందా?**

రెండు దేశాల వాణిజ్య, రక్షణ సంబంధాల్లో స్థిరత్వాన్ని భారత్, చైనాలు కోరుకుంటున్నా.. పరస్పర విశ్వాసం విషయంలో అది ఎంతవరకు నిలుస్తుందనే అనుమానాన్ని పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. 3,379 కిలోమీటర్లున్న రెండు దేశాల సరిహద్దుల్లో భారీగా సైన్యాలు మోహరించి ఉన్నాయి. 1962లో యుద్ధం జరిగినప్పటి నుంచి సరిహద్దు వివాదం అపరిష్కృతంగానే ఉంది. 2020లో గల్వాన్‌లో జరిగిన ఘర్షణ ఉద్రిక్తతలకు ఆజ్యం పోసింది. దానిని పరిష్కరించుకోవడానికి ఇటీవల ప్రయత్నాలు మొదలయ్యాయి. టిబెట్, దలైలామా, నీటి వివాదాలూ రెండు దేశాల మధ్య అపరిష్కృతంగా ఉన్నాయి. మన పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గానిస్థాన్‌లు చైనాతో వాణిజ్యం నెరపుతున్నాయి. ఆ దేశాలతో మనకు దాదాపుగా సత్సంబంధాలు లేవు.

**ఆర్థికంగా ఎదగడానికి..**

2028 నాటికి ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. చైనా తయారీ రంగానికి మన దేశం నుంచే ముడి సరకు వెళ్తోంది. చైనా ఉత్పత్తులు మన దేశానికి వస్తున్నాయి. ఈ విషయంలో సుంకాల నుంచి ఉపశమనం కల్పించుకునే దిశగా రెండు దేశాలు ప్రయత్నిస్తాయి.

**వ్యూహాత్మక అవసరాలు తీరతాయ్..**

భారత్, చైనాల మధ్య చిగురిస్తున్న బంధం.. రెండు దేశాల వ్యూహాత్మక అవసరాలను తీర్చనుంది. గల్వాన్ ఘటనల తర్వాత సరిహద్దుల్లో రెండు దేశాలు సైనికపరంగా భారీగా వ్యయం చేయాల్సి వచ్చింది. దీనివల్ల ఆర్థికాభివృద్ధికి నిధుల లభ్యత తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో సరిహద్దుల వివాదాన్ని పరిష్కరించుకునేందుకు 10 పాయింట్ల ఫార్ములాను రెండు దేశాలు తెరపైకి తెచ్చాయి. సమాచార మార్పిడిని దౌత్యపరంగా, సైనికపరంగా ఇచ్చిపుచ్చుకోవాలని నిర్ణయించుకున్నాయి. దీంతోపాటు దేశీయంగా సంస్కరణలను అమలు చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించాయి. 2024లో రెండు దేశాల వాణిజ్యం 138 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది ఏటా 1.7శాతం పెరుగుతోంది. భౌగోళిక రాజకీయ చిత్రపటాన్ని భారత్, చైనా సంబంధాలు మార్చే అవకాశముంది.

**బాధ్యతాయుత భాగస్వామ్యం దిశగా..**

తరచూ తలెత్తుతున్న అంతర్జాతీయ సంక్షోభాల ప్రస్తుత సమయంలో భారత్, చైనాల బంధం వివేకవంతమైనదే కాకుండా బాధ్యతాయుత భాగస్వామ్యం కానుంది. 70 ఏళ్ల కిందట పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాతో సంబంధాలను నెలకొల్పుకున్న తొలి దేశాల్లో భారత్ ఒకటి. అప్పట్లోనే శాంతియుత ప్రపంచానికి 5 సూత్రాలను అవి ఎంచుకున్నాయి. ఆసియా అభివృద్ధిలో రెండు గ్రోత్ ఇంజిన్లుగా ఉన్న భారత్, చైనాలు.. దక్షిణార్ధ గోళానికి, షాంఘై సహకార సంస్థకు, బ్రిక్స్‌కు, జీ-20కి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఇవి ప్రపంచాన్ని సరైన మార్గంలో నడిపేందుకు కృషి చేయాల్సిన తరుణమిది. వాటి భాగస్వామ్యం ఉభయకుశలోపరిగానే కాకుండా ఇద్దరికీ ప్రయోజనకరంగానే ఉంటుంది.

# మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరటనిస్తాయా?

**ముంబై :** భారత దేశ ఎదుగుదలను అగ్రరాజ్యం అమెరికా ఓర్వలేకపోతోంది. ముఖ్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అయితే గుండెల్లో దడ మొదలైంది. దీంతో ఎలాగైనా భారత్‌ను దెబ్బ కొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే అనేక విధాలుగా ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. మోదీని లొంగదీసుకోవాలని భావించారు. కానీ కుదరకపోవడంతో ఇప్పుడు ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు టారిఫ్‌లు విధించారు. 50 శాతం టారిఫ్‌ల ప్రభావం భారత ఎగుమతులపై తీవ్రంగా పడింది. అయితే భారత్ ఇది తాత్కాలికమే అని భావిస్తోంది. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తోంది. ఈ క్రమంలో తక్షణ నష్టం జరుగకుండా ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలు చేపట్టారు. అయితే ఇవి ఏమేరకు ఊరటనిస్తాయి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోళ్ల కారణంగా భారత ఉత్పత్తులపై 50% టారిఫ్స్ విధించామని చెప్పారు. అయితే మనకన్నా ఎక్కువ దిగుమతి చేసుకుంటున్న చైనా జోలికిమాత్రం వెళ్లడం లేదు. టారిఫ్‌ల ప్రభావంతో భారత్‌లోని టెక్స్‌టైల్స్, ఆభరణాలు, లెదర్, సీఫుడ్ వంటి రంగాల్లో సుమారు 60 బిలియన్ డాలర్ల ఎగుమతులు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ రంగాలు శ్రామిక?ఆధారితమైనవి కావడంతో లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి.ఈ క్రమంలో టారిఫ్స్ ప్రభావాన్ని తగ్గించేందుకు మోదీ సర్కారు జీఎస్టీ సంస్కరణలను ప్రకటించింది. రెండు స్లాబుల జీఎస్టీ వ్యవస్థ (5%, 18%)ను ప్రవేశపెట్టి, దీపావళి నాటికి పన్ను భారం తగ్గించనున్నారు. ఈ సంస్కరణలు దేశీయ వినియోగాన్ని పెంచి, జీడీపీని 0.6% ఉత్తేజితం చేయవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అయితే, ఈ చర్యలు ఎగుమతి రంగంలో నష్టాలను పూర్తిగా భర్తీ చేయలేవని నిపుణులు




హెచ్చరిస్తున్నారు.టారిఫ్‌ల కారణంగా టెక్స్‌టైల్స్, ఆభరణాల వంటి శ్రామిక?ఆధారిత రంగాల్లో ఉద్యోగ నష్టాలు తప్పవు. సూరత్, నోయిడా, తిరుప్పూర్ వంటి ఎగుమతి కేంద్రాల్లో లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆర్థికవేత్త సాక్షి గుప్తా జీడీపీ 6% కంటే తగ్గవచ్చని, నిరుద్యోగం పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ సర్కారు ముందున్న సవాళ్లలో ఎగుమతి నష్టాలను భర్తీ చేయడం, శ్రామిక రంగాలను కాపాడటం, దేశీయ వినియోగాన్ని పెంచడం ప్రధానమైనవి. వాణిజ్య ఒప్పందాల ద్వారా యూరోప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లలో విస్తరణ, ఎస్ఈజెడ్ సంస్కరణలు, ఎగుమతి ప్రోత్సాహకాలు అవసరం.ఇదే సమయంలో మోదీ "స్వదేశీ" ఉద్యమాన్ని ప్రోత్సహిస్తూ, దేశీయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ వ్యూహం దీర్ఘకాలంలో ఆత్మనిర్భర భారత్‌ను నిర్మించగలదు. కానీ తక్షణ ఎగుమతి నష్టాలను భర్తీ చేయడం కష్టం. రష్యాతో వాణిజ్యాన్ని కొనసాగించేందుకు భారత్ నిర్ణయం దౌత్యపరమైన సవాళ్లను తెచ్చిపెడుతోంది.

# భారత విపణిలో టెస్లాకు నిరాశే..
# ఆశించిన స్థాయిలో లేని బుకింగ్స్..!

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జులై 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఆ తర్వాత ఢిల్లీలో రెండో షోరూంను కూడా లాంఛ్ చేసింది. ఎన్నో అంచనాలతో భారత విపణిలోకి అడుగుపెట్టిన టెస్లాకు నిరాశే ఎదురైంది. ఆశించిన స్థాయిలో బుకింగ్స్ జరగలేదని సమాచారం. బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం.. జులై నుంచి ఇప్పటి వరకూ మొత్తం 600 బుకింగ్స్ మాత్రమే వచ్చాయి. కంపెనీ అంచనాల కంటే ఇవి చాలా తక్కువ. ఎందుకంటే టెస్లా ప్రపంచ వ్యాప్తంగా కేవలం నాలుగు గంటల్లోనే ఇన్ని కార్లను విక్రయిస్తుంది. దీంతో భారత్‌లో టెస్లాకు అనుకున్నంత స్పందన రాలేదని కంపెనీకి చెందిన కీలక వ్యక్తులను ఊటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. టెస్లా భారత్‌లో ఈ ఏడాది 350 నుంచి 500 కార్లను డెలివరీ చేయాలని ప్లాన్ చేసుకుంది. ఇందు కోసం మొదటి బ్యాచ్ షాంఘై నుంచి ఈ నెల మొదట్లో భారత్‌కు చేరుకోవచ్చని సమాచారం. ఈ వాహనాల డెలివరీలను ప్రస్తుతానికి ముంబై, ఢిల్లీ, పుణే, గురుగ్రామ్ నగరాలకే పరిమితం చేయాలని కంపెనీ భావిస్తోంది. పూర్తి చెల్లింపుల తర్వాతే కార్లను డెలివరీ చేయనుంది. ప్రస్తుతం




ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను (%ువంశ్రీు ‾ వీశీవశ్రీ%) భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది టెస్లా. %=ఔణ% (రియర్-వీల్ డ్రైవ్), లాంగ్-రేంజ్ %=ఔణ% వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే %=ఔణ% వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. అయితే, భారత్‌లో సగటు ఎలక్ట్రిక్ కారు ధర రూ.22 లక్షలు ఉంది. టెస్లా మోడల్ వై ధర దాదాపు రూ.60 లక్షల వరకు ఉంది. టెస్లాకు బ్రాండ్ పేరు ఉన్నప్పటికీ ఎక్కువ ధర కారణంగా భారత %జుఎ%మార్కెట్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోతోందన్నది టాక్.

## మనల్ని ఎవరూ ఆపలేరు.. వృద్ధిరేటుపై ప్రధాని మోదీ



భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాల ను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ఎన్ని సవాళ్లు ఎదురైనా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించిందని చెప్పారు. దేశ ఆర్థికవ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఢిల్లీలోని బశోభూమిలో నిర్వహించిన 'సెమీకాన్ ఇండియా 2025' సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందని ప్రధాని చెప్పారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని, ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత లాంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్ త్వరలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించనుందని ప్రధాని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని అన్నారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నామని ప్రపంచదేశాలు చెప్పుకునే రోజు త్వరలోనే రానుందని చెప్పారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదని చెప్పారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## యుద్ధం ముగింపునకు ట్రంప్‌తో అంగీకారం: పుతిన్




**మాస్కో:** గత నెలలో అలాస్కాలో అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ జరిగిన భేటీలో ఉక్రెయి న్తో యుద్ధానికి ముగింపు పలికే విషయమై ఒక అంగీకారానికి వచ్చినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాది మిర్ పుతిన్ వెల్లడించారు. ఆ దిశగా జరుగుతున్న ప్రయత్నాలతో ఉక్రెయిన్లో శాంతి నెలకొంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెడెన్ స్కీతో శాంతి చర్చలకు అంగీక దించారా అన్న ప్రశ్నకు మాత్రం ఆయన సమాధా సమివ్వలేదు. ఈ విషయమై మధ్యవర్తిత్వం వహిస్తున్న ట్రంప్ సోమవారం కల్లా. జెలెన సీతో శాంతి చర్చలకు అంగీకరించేదీ లేనిదీ స్పష్టత ఇవ్వాలంటూ పుతిన్‌కు గడువు ఇవ్వడం తెల్సిందే. చైనాలోని తియాంజిన్లో ఎస్సీవో శిఖరాగ్రానికి యాత్రను ఈ సందర్భంగా మ యుద్ధానికి పశ్చిమ దేశాలే కారణమని నిందించారు.

## డేంజర్ మార్క్ దాటేసిన యమునా.. ఢిల్లీకి వార్నింగ్ బెల్



యమునా నది ఉగ్రరూపంతో.. దేశ రాజధాని పరిధిలోని పలు ఇళ్లలోకి మంగళవారం ఉదయం నీరు చేరింది. నది ప్రవాహం డేంజర్ మార్క్ దాటేయడం, ఎగువ నుంచి వరద పోటెత్తుతుండడంతో కొనసాగుతుండడంతో ఢిల్లీకి ముంపు హెచ్చరికలు జారీ అయ్యాయి. మరోవైపు.. భారీ వర్షాలతో గురుగ్రామ్‌లోనూ జనజీవనం స్తంభించిపోగా, మరోసారి భారీ వర్షం కురవొచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో యమునా నదికి వరద నీరు పోటెత్తుతోంది. హర్యానా హాథ్నీకుండ్ బ్యారేజ్ నుంచి భారీగా వరద నీరు కిందకు విడుదల అవుతోంది. దీంతో.. రాజధాని లోతట్టు ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉందని, హెచ్చరికలు జారీ చేశామని అధికారులు అంటున్నారు. మరోవైపు షాదరా జిల్లాలో యమునా నదిపై ఉన్న లోహాపుల్ వంతెన మీదుగా మంగళవారం సాయంత్రం రాకపోకలు పూర్తిగా బంద్ చేయనున్నట్లు జిల్లా మేజిస్ట్రేట్ ప్రకటించారు. సోమవారం కురిసిన భారీ వర్షంతో గురుగ్రామ్ అతలాకుతలం అయ్యింది. గురుగ్రామ్ ట్రాఫిక్‌కు సంబంధించిన ఓ వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. 20 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో.. అధికారులు అప్రమత్తం అయ్యారు. మంగళవారం కూడా వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో విద్యా సంస్థలను మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే ఆన్‌లైన్ తరగతులు నిర్వహించుకోవచ్చని, అలాగే ఉద్యోగులకు వర్క్‌ఫ్రమ్ హోం వెసులు బాటు కల్పించాలని కంపెనీలకు అధికార వర్గాలు సూచించాయి. రోడ్ల మీద భారీగా నీరు చేరడంతో జనాలు తీవ్ర అవస్థలు పడ్డారు. మంగళవారం భారీ వర్షం కురిసే అవకాశం ఉండడంతో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ద్వారాకా ఎక్స్‌ప్రెస్ వే సర్వీస్ లేన్‌పై భారీగా వరద నీరు చేరడంతో మూసేశారు.




## 'మట్టి కుస్తీ'కి సీక్వెల్‌ను ప్రకటించిన విష్ణు విశాల్

తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'గట్ట కుస్తీ' (తెలుగులో మట్టి కుస్తీ) స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం 2022లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించారు మేకర్స్. కథానాయకుడు విష్ణు విశాల్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమాకి 'గట్ట కుస్తీ 2' అని పేరు పెట్టారు. దీనికి సంబంధించిన ఒక అనౌన్స్‌మెంట్ వీడియోను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది. 'గట్ట కుస్తీ' సినిమాకు దర్శకత్వం వహించిన చెల్లా అయ్యావు ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతుండగా.. మొదటి భాగంలో నటించిన విష్ణు విశాల్, ఐశ్వర్య లక్ష్మి ఈ సీక్వెల్‌లో కూడా ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే, కరుణాస్, మునీష్కాంత్, కాళీ వెంకట్ వంటి నటులు కూడా ఇందులో కొనసాగనున్నారు. విష్ణు విశాల్ తన సొంత నిర్మాణ సంస్థ 'విష్ణు విశాల్ స్టూడియోస్'తో పాటు 'వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్'తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## 'ఓజీ' కొత్త గ్లింప్స్.. విలన్ పాత్ర పరిచయం

'ఓజీ' సినిమా నుంచి కొత్త గ్లింప్స్ రిలీజ్ చేశారు. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉదయం.. కారుపై ఓజీ కూర్చున్న ఓ కొత్త లుక్ రిలీజ్ చేశారు. ఇప్పుడు గ్లింప్స్ వీడియో విడుదల చేశారు. ఇందులో విలన్ పాత్రధారిని పరిచయం చేశారు. అతడి పాత్ర పేరు ఓమి. బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ ఈ రోల్ చేశాడు. సదరు పాత్రతో గ్లింప్స్ చివరలో హ్యాపీ బర్త్ డే ఓజీ అని చెప్పించారు. అంతా బాగానే ఉంది గానీ పవన్ పుట్టినరోజు సందర్భంగా అతడిని హైలైట్ చేసే గ్లింప్స్ లాంటిది పడితే అభిమానులు కాస్త ఖుషీ అయ్యేవారు. అలా కాకుండా హీరో కంటే విలన్ పాత్రకు ఎక్కువ ఎలివేషన్స్ ఇచ్చేలా గ్లింప్స్ రిలీజ్ చేయడం కాస్త విచిత్రంగా అనిపించింది. ఎప్పటిలానే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ బాగున్నాయి. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాని ఈ నెల 25న థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. సుజీత్ దర్శకుడు కాగా తమన్ సంగీతమందించాడు. డీవీవీ దానయ్య నిర్మాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ఈ సినిమాకు అభిమానుల్లో బజ్ గట్టిగానే ఉంది. పవన్ గత చిత్రం 'హరిహర వీరమల్లు' దారుణంగా ఫెయిల్ అవడంతో ఈ మూవీపై ఫ్యాన్స్ బోలెడు ఆశలు పెట్టుకున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి?



## సెకండ్ పార్ట్‌లో హీరో అతడే.. మెయిన్ విలన్ క్లూ

గత వీకెండ్‌లో మూడు నాలుగు తెలుగు సినిమాలు రిలీజైతే వాటిలో కొన్నింటికి పాజిటివ్ టాక్ వచ్చింది. కానీ జనాలు పెద్దగా ఇంట్రెస్ట్ చూపించట్లేదు. మరోవైపు మలయాళ డబ్బింగ్ మూవీ 'కొత్త లోక'కి తెలుగులో ఓ మాదిరి రెస్పాన్స్ వచ్చింది. మెట్రో సిటీల్లో ఆదివారం వరకు మంచి ఆక్యుపెన్సీ చూపించింది. తొలి నుంచి ఇది సూపర్ హీరో తరహా యూనివర్స్ అని చెప్పిన టీమ్.. ఇప్పుడు మరిన్ని ఆసక్తికర విషయాల్ని రివీల్ చేసింది. మనం పురాణాల్లో విన్న యక్షిణి పాత్రని తీసుకుని, దానికి సూపర్ పవర్స్ జోడించి 'కొత్త లోక' సినిమాని తీశారు. కల్యాణి ప్రియదర్శన్ లీడ్ రోల్ చేసింది. బడ్జెట్ కూడా రూ.35-40 కోట్ల మధ్యనే అని టాక్. అయితే ఇంత తక్కువ బడ్జెట్ పెట్టి ఈ రేంజు ఔట్ పుట్ చూపించడంపై ప్రేక్షకులు ఆశ్చర్యపోతున్నారు. సినిమా పాజిటివ్ టాక్ రావడంతో పాటు రూ.60-70 కోట్ల వరకు కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. అంటే లాభాల్లోకి ఎంటరైనట్లే. తాజాగా ఈ చిత్రానికి వస్తున్న ఆదరణ గురించి మాట్లాడిన దర్శకుడు డొమినిక్ అరుణ్.. ఈ మూవీ ఫ్రాంచైజీలో మొత్తం ఐదు పార్ట్స్ ఉంటాయని చెప్పుకొచ్చాడు. అలానే 'కొత్త లోక' సినిమా ప్రారంభంలోనే మెయిన్ విలన్ ఎవరనేది హింట్ ఇచ్చామని పేర్కొన్నాడు. ఐదు భాగాలకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ అంతా షూటింగ్ మొదలవకముందే పూర్తి చేశామని క్లారిటీ ఇచ్చాడు. ఈ మూవీలో అతిథి పాత్రలో కనిపించి ఆకట్టుకున్న టొవినో థామస్.. రెండో పార్ట్‌లో లీడ్ రోల్ చేస్తాడనే రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే 'కొత్త లోక' తొలి పార్ట్ చివరలో దుల్కర్ సల్మాన్ కూడా కనిపించాడు. రాబోయే పార్ట్స్‌లో ఏదో ఒకదానిలో దుల్కర్ కూడా కచ్చితంగా ఉండటం గ్యారంటీ. ఇప్పటివరకు కమర్షియల్‌గా గుర్తింపు తెచ్చుకున్న కల్యాణి.. ఈ సినిమాతో మరింతగా క్రేజ్ సంపాదిస్తుండటం విశేషం.

## కొత్త స్పాన్సర్ వేటలో బీసీసీఐ.. రూ.300 కోట్ల టర్నోవర్ ఉంటేనే ఛాన్స్!

భారత క్రికెట్ నియంత్రణ మండలి కొత్త జెర్సీ స్పాన్సర్ వేటలో పడింది. కేంద్ర తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్, గ్యాంబ్లింగ్ నియంత్రణ చట్టం కారణంగా డ్రీమ్ 11తో ఒప్పందం రద్దు చేసుకున్న బీసీసీఐ.. టీమిండియా కొత్త స్పాన్సర్ కోసం దరఖాస్తులు ఆహ్వానించింది. ఆసక్తి గల కంపెనీల నుంచి బిడ్డింగ్ స్వీకరిస్తామని తెలిపింది. స్పాన్సర్ నియమ నిబంధనల గురించిన వివరాలు సెప్టెంబర్ 2 మంగళవారం నుంచి అందుబాటులో ఉంచనుంది. అంతేకాదు దరఖాస్తులు సమర్పించేందుకు సెప్టెంబర్ 16 తుది గడువుగా నిర్ణయించింది బీసీసీఐ. కొత్త స్పాన్సర్ ఎంపిక విషయంలో మాకు స్పష్టత ఉంది. ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం విధించినందున డ్రీమ్ 11 వంటి సంస్థలతో బీసీసీఐ స్పాన్సర్‌షిప్‌ను కొనసాగించదు. కొత్తగా అమల్లోకి వచ్చిన ఆంక్షల కారణంగా డ్రీమ్ 11తో ఒప్పందం ముగిసిపోయింది. అందుకే కొత్త స్పాన్సర్ ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. ఆశావహులు సెప్టెంబర్ 16లోపు బిడ్డింగ్ వేయాలి అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించాడు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా కొత్త స్పాన్సర్ ఎంపిక చేపట్టనుంది బీసీసీఐ. అందుకే.. స్పాన్సర్‌కు ఉండాల్సిన అర్హత ప్రమాణాలను వెబ్‌సైట్‌లో పెట్టింది. ఆర్థికంగా, వ్యక్తిగతంగా కొన్ని లక్షణాలు ఉన్న వాటినే పరిశీలిస్తామని భారత బోర్డు స్పష్టంగా పేర్కొంది. అవేంటంటే.. గత మూడేళ్ల కాలంలో కంపెనీ టర్నోవర్ సగటున రూ.300 కోట్లు ఉండాలి. కంపెనీ నికర ఆస్తుల విలువ గత మూడేళ్లలో రూ.300 కోట్లు ఉండి తీరాలి.




### వ్యక్తిగతంగా అయితే..

కంపెనీపై, ఆ సంస్థ యజమానిపై ఎటువంటి క్రిమినల్ కేసులు ఉండకూడదు. మోసాలకు పాల్పడం, ఆర్థిక నేరాల్లో భాగమవ్వడం వంటివి అన్నమాట. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఆర్థికపరమైన ప్రయోజనాల్లో వైరుధ్యం ఉండకూడదు. ఏదైనా నేరం కింద రెండేళ్లకు పైగా జైలు జీవితం అనుభవించకూడదు. మరీ ముఖ్యంగా రిజర్వ్ బ్యాంక్ ఇండియా జాబితాలో ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా ఉండకూడదు. అథ్లెటిక్స్, క్రీడా దుస్తులతో పాటు పరికరాల తయారీ కంపెనీలు బిడ్డింగ్ వేయవచ్చు. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, ఫైనాన్షియల్ సర్వీస్ అందించే కంపెనీలు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆల్కహాల్ లేని శీతల పానీయాల కంపెనీలు కూడా అర్హులే. బీమా కంపెనీలతో పాటు ఫ్యాన్స్ మిక్సర్ గ్రౌండర్స్, సేఫ్టీ లాక్స్ సంస్థలు కూడా ఆసక్తి ఉంటే బిడ్డింగ్‌లో పాల్గొనవచ్చు.

### బిడ్డింగ్‌కు వీళ్లు అనర్హులు

ఆన్‌లైన్ మనీ గేమింగ్, బెట్టింగ్ లేదా గ్యాంబ్లింగ్‌తో సంబంధం ఉన్న కంపెనీలు. క్రిప్టో కరెన్సీకి సంబంధించిన వ్యాపారాలతో ముడిపడి ఉన్న కంపెనీలు. ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ చట్టం 2025 ప్రకారం నిషేధిత జాబితాలో ఉన్న కంపెనీలు. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీకి ముందే జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్ 11తో ఒప్పందం రద్దు కావడంతో టీమిండియా స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగనుంది. అయితే.. ఆసియా కప్ జరుగుతుండగానే కొత్త స్పాన్సర్‌ను వెతికే పనిలో పడింది బీసీసీఐ. తొలి పోరులో భారత్ సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో.. సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో.. సెప్టెంబర్ 19న ఒమన్‌తోతలపడనుంది.

## బుమ్రాతో నాకు పోలికా?.. మేమిద్దరం..: వసీం అక్రమ్

జస్ప్రీత్ బుమ్రా.. ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. అన్ని ఫార్మాట్లలో టీమిండియా పేస్ దళానికి నాయకుడిగా వ్యవహరిస్తున్నాడు. బుమ్రా బౌలింగ్ చేస్తుంటే ప్రత్యర్థి బ్యాటర్ వెన్నులో వణుకు పుట్టాల్సిందే. ఇంగ్లండ్ పర్యటనలో కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడినప్పటికి తన అత్యుత్తమ ప్రదర్శనను బుమ్రా ఇచ్చాడు. ఇటీవలే తన ఫిట్‌నెస్ టెస్టులను క్లియర్ చేసిన ఈ టీమిండియా పేస్ గుర్రం.. ఆసియాకప్-2025కు సిద్ధమవుతున్నాడు. ఈ నేపథ్యంలో బుమ్రాపై పాకిస్తాన్ మాజీ కెప్టెన్, స్వింగ్ సుల్తాన్ వసీం అక్రమ్ ప్రశంసల వర్షం కురిపించాడు. ప్రస్తుత తరంలో బుమ్రాను మించిన బౌలర్ మరొకరు లేరని అక్రమ్ కొనయాడాడు. అదేవిధంగా బుమ్రాను తన పోల్చడంపై ఈ పాక్ దిగ్గజం స్పందించాడు. కాగా ఇప్పటికే చాలా సందర్భాల్లో మాజీలు బుమ్రాను అక్రమ్‌తో పోల్చారు. ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో కామెంటేటర్‌గా వ్యవహరించిన భారత మాజీ పేసర్ వరుణ్ అరుణ్ అయితే ఏకంగా వసీం అక్రమ్ కంటే బెటర్ బౌలర్ అని పేర్కొన్నాడు. అయితే వసీం అక్రమ్ కూడా 90లలో తన పేస్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లకు చుక్కలు



చూపించేవాడు. "జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలోని గొప్ప బౌలర్లలో ఒకడు. అతడికి అద్భుతమైన బౌలింగ్ యాక్షన్ ఉంది. మంచి వేగంతో కూడా బౌలింగ్ చేయగలడు. అయితే 90లలో ఆడిన బౌలర్లను ఇప్పుడు ఉన్న బౌలర్లతో పోల్చడం సరికాదు. అతను కుడిచేతి వాటం బౌలర్, నేను ఎడమచేతి వాటం బౌలర్‌ని. అతడితో నన్ను ఎలా పోలుస్తారు. బుమ్రా బౌలింగ్ యాక్షన్ వేరు, నా బౌలింగ్ యాక్షన్ వేరు. సోషల్ మీడియాలో ఇటువంటి చర్చలు నేను తరుచుగా చూస్తున్నాను. ఊళ్లో పెళ్లికి కుక్కల హడావుడిలా ఉంది. ఈ మాజీ క్రికెటర్ల చర్చలను నేను పట్టించుకోను. బుమ్రా కూడా పట్టించుకోడు. ఈ తరంలో బుమ్రా గొప్ప బౌలర్. మా జనరేషన్‌లో మా స్థాయికి తగ్గట్టు మేము రాణించాము. కాబట్టి రెండు తరాలను పోల్చాల్సిన అవసరం లేదని జియో న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అక్రమ్ పేర్కొన్నాడు.

## స్పోర్ట్స్

### 'ఆసియా కప్-2025లోనూ అతడిని ఆడించరు.. మళ్లీ బెంచ్ మీదే'




టీమిండియాకు దొరికిన అదురైన లెఫ్టార్మ్ స్పిన్నర్లలో కుల్దీప్ యాదవ్ ఒకడు. అండర్-19 ప్రపంచకప్-2014లో భారత్ తరపున ఆరు ఇన్నింగ్స్‌లో పద్నాలుగు వికెట్లు కూల్చి వెలుగులోకి వచ్చాడీ కాన్పూర్ 'కుర్రాడు'. ఆ తర్వాత దేశీ క్రికెట్లో, ఐపీఎల్‌లో రాణించి టీమిండియాకు ఆడే అవకాశం దక్కించుకున్నాడు. చైనామన్ స్పిన్నర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్న కుల్దీప్ యాదవ్.. ఇప్పటికే మ్యాచ్ విన్నర్‌గా నిరూపించుకున్నాడు. గతేడాది సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌ను భారత్ 4-1తో గెలవడంలో కుల్దీప్‌ది కీలక పాత్ర. అదే విధంగా.. టీ20 ప్రపంచకప్-2024, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 టైటిళ్లను టీమిండియా సొంతం చేసుకోవడంలోనూ అతడు కీలకంగా వ్యవహరించాడు. అయినప్పటికీ చాన్నాళ్లుగా కుల్దీప్ బెంచ్‌కే పరిమితమవుతున్నాడు. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా ఐదు టెస్టుల్లోనూ అతడికి ఆడే అవకాశం రాలేదు. మార్చిలో చివరగా టీమిండియాకు ఆడిన కుల్దీప్ యాదవ్.. ఆసియా కప్-2025 టోర్నమెంట్‌తో పునరాగమనం చేసే అవకాశం ఉంది.

### ఇంగ్లండ్‌లో ఆడిస్తే గెలిచేవాళ్లం

అయితే, ఈ టీ20 టోర్నీలోనూ కుల్దీప్ యాదవ్ బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశం ఉందని.. భారత మాజీ స్పిన్నర్ మణిందర్ సింగ్ అంటున్నాడు. "ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో కుల్దీప్ యాదవ్‌ను ఆడించి ఉంటే.. టీమిండియా 3-1తో గెలిచేది. కుల్దీప్ లాంటి బౌలర్లు అరుదుగా ఉంటారు. ఇంగ్లిష్ బ్యాటర్లు అతడి బౌలింగ్‌లో ఇబ్బందిపడేవారు. అతడి గూగ్లీలను వాళ్లు రీడ్ చేయలేకపోయేవారు. తొలి టెస్టులో వాళ్లు 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించారు. ఆ సమయంలో కుల్దీప్ గనుక మైదానంలో ఉండి ఉంటే ఇలా జరిగేదే కాదు. ఈసారి కూడా బెంచ్ మీదే!

ఇక ఆసియా కప్ టోర్నీలోనూ ఇద్దరు స్పిన్నర్లను మాత్రమే ఆడించాలని భావిస్తే.. మేనేజ్‌మెంట్ కుల్దీప్ యాదవ్‌ను ఈసారి కూడా పక్కనపెట్టవచ్చు. వరుణ్ చక్రవర్తిని ఆడిస్తారు. బ్యాటింగ్ కూడా చేయగలడు కాబట్టి అక్షర్ పటేల్‌ను తీసుకుంటారు" అని మణిందర్ సింగ్ ఇండియా టుడేతో పేర్కొన్నాడు. కాగా సెప్టెంబరు 9- 28 వరకు యూఏఈ వేదికగా ఆసియా కప్ టోర్నీ నిర్వహణకు షెడ్యూల్ ఖరారైంది. ఇదిలా ఉంటే.. చివరగా ఇంగ్లండ్‌లో పర్యటించిన టీమిండియా ఆండర్సన్- టెండుల్కర్ ట్రోఫీని 2-2తో సమం చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ టూర్‌తోనే శుబ్‌మన్ గిల్ టీమిండియా టెస్టు సారథిగా ప్రయాణం ఆరంభించాడు. బౌలింగ్ దళంలో పేసర్లు మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్, ప్రసిద్ కృష్ణ కీలకంగా వ్యవహరించగా.. స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా సత్తా చాటాడు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.